

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 24, జనవరి, 2023 16 పేజీలు


## మినీ జాతర పనులు ప్రోగ్రెస్‌గా ఉండాలి





మినీ జాతరపై అధికారులతో మాట్లాడుతున్న మంత్రి సత్యవతిరాథోడ్ 2లో..

## 317 జీఓ అమలుతో.. అలజడి



**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:** జిల్లాల పునర్విభజనలో భాగంగా ప్రభుత్వం అమలు చేసిన జీవో 317 వివాదాస్పదంగా మారింది, రాష్ట్రపతి ఉత్తర్వుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం 202, డిసెంబర్ 6న 317 జీవోను అమలు చేసేందుకు శ్రీకారం చుట్టింది. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఈ జీవో వర్తింపజేయడంతో అలజడి మొదలైంది. జీవోను సక్రమంగా అధ్యయనం చేయకుండా ఉద్యోగ సంఘాల నేతలను సంప్రదించకుండా ఆగమేఘాలపై జీవోను అమలు చేశారనే విమర్శలు ఇప్పటికీ వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణలో జోనల్ వ్యవస్థలో మార్పులు, చేర్పులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

బదిలీలకు అవకాశమివ్వాలంటున్న ఉపాధ్యాయులు

జీరో సర్వీస్ నిబంధన మార్గదర్శకాల్లో చేర్చాలి

స్పౌజ్ సమస్యను పరిష్కరించాలి

2 లో..



## బిఆర్ఎస్‌లో భగ్గుమన్న విభేదాలు



గండ్ర వర్సెస్ సిరికొండ వర్గీయుల బాహాబాహీ..

ఎమ్మెల్సీ కవిత సాక్షిగా ఇరు వర్గీయుల నిరసనలు

రాజుకుంటున్న వర్గపోరుతో ఎన్నికల్లో బిఆర్ఎస్ గట్టెక్కేనా..!

సంఘటనతో అధిష్టానం సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం..?



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

బిఆర్ఎస్ పార్టీలో వర్గ విబేధాలు చిలికి చిలికి నేరుగా సిఎం కేసిఆర్ కూతురు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సాక్షిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో భగ్గుమన్నాయి. ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి వర్సెస్ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి వర్గీయుల మధ్య శిలాఫలకం విషయంలో వర్గవిబేధాలు ఒక్కసారిగా రాజుకున్నాయి. ఈసంఘటన విషయంలో బిఆర్ఎస్ అధిష్టానం సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం. 2లో..

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి



16లో..

నగరమేయర్ గుండు సుధారాణి

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో చేపడతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సొమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో అభివృద్ధి పనుల పురోగతి డివిజన్ల వారిగా అధికారులతో కూలంకుషంగా సమీక్షించి త్వరితగతిన పూర్తి చేయుటకు దిశానిర్దేశనం చేయడం జరిగింది.

## ప్రతీ అర్జీ స్వీకరణకు సిద్ధం

కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్



16లో..

## ప్రజలిచ్చిన వినతులను పరిశీలించి పరిష్కరించాలి



16లో..

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

మహబూబాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో విన్నవించుకున్న సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు.

# బిఆర్ఎస్‌లో భగ్గుమన్న విభేదాలు

(మొదటి పేజీ తరువాయి..)

భూపాలపల్లి నియోజకవర్గంలో ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీలో గుసగుసలుగా విబేధాలున్నా నేరుగా బయటకు రాలేదు. ఆదివారం ఎమ్మెల్సీ కవిత పర్యటన నేపథ్యంలో ఒక్కసారిగా వర్గపోరు బాహటంగా కనబడడంతో ప్రజల్లో ఒకింత చర్చ జరుగుతోంది. ఇది ఇలా ఉండగా ప్రతిపక్ష పార్టీలు సైతం బిఆర్ఎస్ వర్గపోరును క్యాచ్ చేసుకునే అవకాశం లేకపోలేదు. ఏది ఏమైనా ఎన్నికలు ఇంకొన్ని నెలలుగా ఉండడంతో ఇప్పటికే నియోజకవర్గంలో బిఆర్ఎస్ గట్టి ప్రచారం నిర్వహించాల్సి ఉండగా నువ్వా..నేనా అన్నట్లు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పర్యటనలు ఉంటున్నాయని దీంతో ఎవరివైపు ఉండాలన్నా కొంత ఇబ్బందిగా ఉందనేది బిఆర్ఎస్ వర్గాల్లో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జెడ్పీ ఛైర్‌ఫర్సన్ గండ్ర జ్యోతిలు పర్యటిస్తునే ఉన్నారు. మరోవైపు ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి నియోజకవర్గంలో తనదైన ముద్రవేసుకునేందుకు గాను పర్యటనలు కొనసాగిస్తూనే ఉన్నారు. అధిష్టానం రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా నాకంటే నాకు టికెట్ ఇస్తుందనే ధీమాలో ఇరువురు ఉండడంతో ఇలాంటి వర్గపోరు తలెత్తుతుందనేది అక్షర సత్యం. ఈవిషయంలో అధిష్టానం తాడోపేడో తేల్చితేనే భూపాలపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలో చీలికలు ఉండకుండా గట్టి పోటీ ఉంటుందని, దీంతో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని కార్యకర్తలు ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. అధిష్టానం మాత్రం ఒకరూ కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచి బిఆర్ఎస్‌లో చేరడంతో వెంకటరమణా రెడ్డికి అవకాశాలు, అదేవిధంగా స్పీకర్‌గా ఉన్నకాలంలో మధుసూదనా చారి చేసిన సేవలు, కార్యక్రమాలు, ప్రజల్లో ఉన్న ఆదరాభిమానాల విషయంలో, అలాగే అధిష్టానం వద్ద గట్టి పట్టు ఉండడంతో మధూసూదనా చారికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా ప్రస్తుతం రానున్న ఎన్నికల్లో మాత్రం భూపాలపల్లి నియోజకవర్గంలో ఇటు కాంగ్రెస్, అటు బిజేపి గట్టి పోటీని ఇచ్చే అవకాశాలు లేకపోలేదని ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు తెలుపకనే తెలుపుతున్నారు. గత ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చిన గండ్ర సత్యనారాయణ రావు వరుస ఓటమిల సింపతితో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలిచే అవకాశాలు ఉన్నట్లు కాంగ్రెస్ వర్గీయులతో పాటు కొంతమంది అంచనా వేసి చెప్పకనే చెబుతున్నారు. బిజేపి కూడా గతంలో కంటే ప్రస్తుతం రాష్ట్రంలో, నియోజకవర్గాల్లో ఊపందుకుంది. ఈనేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీలో వర్గ విబేధాలు నెలకొనడంతో కాంగ్రెస్, బిజేపి పార్టీలు అస్త్రంగా వాడుకునే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే కొంతమంది కింది స్థాయి నాయకుల వల్ల బిఆర్ఎస్ పార్టీ ఆదరణ భూపాలపల్లి పట్టణంతో పాటు కొన్ని గ్రామాల్లో కోల్పోయే ప్రమాదం లేకపోలేదు. దీన్ని నాయకత్వం సరిదిద్దుకుంటే తప్పా గ్రామాల్లో ముందుకు పోలేదనే వాదన ఉంది. బిఆర్ఎస్‌లోకి ఎమ్మెల్యే గండ్ర రాకతో ఓవైపు సిరికొండ వర్గీయులను కూడా టార్గెట్ చేశారని, దీంతో కొంతమంది పార్టీని వీడారని మరికొంతమంది స్థబ్ధుగా ఉన్నారనే టాక్ ఉంది. మరోవైపు ఎమ్మెల్యే అనుచర గణం, మరికొంతమంది బిఆర్ఎస్‌లో కీలకంగా కొనసాగుతున్నారు. అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో పార్టీని వీడినట్లు ఎమ్మెల్యే గండ్ర ప్రకటించినా కానీ ప్రజల్లో, కాంగ్రెస్ ఓటర్ల మదిలో మాత్రం గండ్ర పట్ల కొంత మైనస్ ఉందని తెలుస్తోంది. పార్టీ పుట్టినప్పటి నుండి ఒకే పార్టీలో కొనసాగుతున్నా సిరికొండకు కూడా అంతే సింపతి ఉన్నట్లు తెలుస్తోంది. ఇది ఇలా ఉండగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్‌గా జక్కు శ్రీహర్షిణీ గెలుపొందగా దళిత మహిళ అనే సాకుతో ఎమ్మెల్యే దూరం పెడుతున్నారనే విషయం జిల్లాలో నెలకొంది. ఇప్పటికే జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మల్హర్‌రావు, మహాముత్తారం, మహదేవపూర్, పలిమెల మండలాలకే పరిమితమైంది. ఏదైనా ఆఫిషియల్ కార్యక్రమాల్లో అడపదడపా పాల్గొన్న కానీ ఆమెకు అంతగా విలువులు ఇవ్వడం లేదని ఇప్పటికే బాహటంగా శ్రీహర్షిణీ చెప్పడంతో బిఆర్ఎస్ పార్టీ, ఎమ్మెల్యే వర్గాల్లో ప్రజల వద్ద కొంత మేరకు మైనస్ ఉందనేది పచ్చినిజం. భూపాలపల్లి నియోజకవర్గంలోని భూపాలపల్లి, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి, రేగొండ, గణపురం మండలాల్లో జెడ్పీ ఛైర్‌ఫర్సన్ శ్రీహర్షిణీ పర్యటనే ఉండడం లేదు. వారిని పర్యటించకుండా ఎమ్మెల్యే గండ్ర చేస్తూన్నారని జిల్లాలో జోరు ప్రచారం సాగుతుంది. దళిత మహిళ అనే జెడ్పీ ఛైర్‌ఫర్సన్‌ను ఎదుగనివ్వొద్దని ఇలా చేస్తున్నారేమోనని దళిత సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీంతో భూపాలపల్లి నియోజకవర్గంలో జెడ్పీ ఛైర్‌ఫర్సన్ శ్రీహర్షిణీ అంటే చాలా మందికి తెలువకుండా పోయిందని పలువురు తెలుపడం గమనార్హం. వరంగల్ జెడ్పీ ఛైర్‌ఫర్సన్ గండ్ర జ్యోతినే భూపాలపల్లి నియోజకవర్గంలో ఎక్కువగా పర్యటిస్తుండడంతో శ్రీహర్షిణీని ఇక్కడ తిరుగకుండా చేస్తున్నారేమోనని పలువురు చర్చించుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా రానున్న ఎన్నికల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే గండ్ర సతీమణీ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పోటీలో ఉండేందుకు సిద్ధంగా ఉన్నారని బిఆర్ఎస్ వర్గాల్లో, ప్రజల్లో గుసగుసలు ఉన్నాయి. ఏదిఏమైనా కానీ బిఆర్ఎస్ పార్టీలో వర్గపోరుతో పాటు మైనస్‌లు ఇలానే కొనసాగితే పార్టీకి నియోజకవర్గంలో గడ్డుకాలం నెలకొనే అవకాశం లేకపోలేదు.

# 317 జీఓ అమలుతో అలజడి

(మొదటి పేజీ తరువాయి..)

ఆ తరువాత జోన్‌లను ఏర్పాటు చేసింది. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం ఉద్యోగాల కేటాయింపు స్థానికత ఆధారంగానే జరగాలని ఉన్నప్పటికీ సీనియారిటీని ప్రాతిపదికన తీసుకుని జూనియర్లకు నష్టం జరిగేలా చేశారని ఒకవైపు ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మరో వైపు సంఘాల నాయకులు విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన న్నతులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి షెడ్యూల్‌ను ప్రకటించింది. మార్గదర్శకాలు ప్రకటించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో 317 జీవో ఆధారంగా స్థానికేతర జిల్లాలకు వెళ్లిన టీచర్లు ప్రస్తుతం జరగబోయే బదిలీల్లో అవకాశాలు కల్పించాలని ఆందోళన చేస్తున్నారు. రోజు రోజుకు ఆందోళన తీవ్రమవుతుంది. బదిలీలకు రెండేళ్ల సర్వీస్ నిబంధన ఎంత మేరకు సమంజసమంటున్నారు. జీరో సర్వీస్‌ను అమలు చేసి బదిలీలకు అవకాశం ఇవ్వాలంటున్నారు. అంతే కాకుండా వేర్వేరు ప్రాంతాల్లో పనిచేస్తున్న భార్యాభర్తలు(స్పౌజ్) ఒకేచోట పనిచేసే అవకాశం కల్పించాలని ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. రెండు రోజులుగా ప్రగతి భవన్‌ను ముట్టడి ంచారు. భార్యాభర్తలు, పిల్లలతో సహా ఈ ఆందోళనలో పాల్గొని న్యాయమైన సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నినాదాలిచ్చారు. ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులను పోలీసులు అరెస్టు కూడా చేశారు. బదిలీలు, పదోన్నతులు కల్పించేందుకు ప్రభుత్వం షెడ్యూలు ప్రకటించినప్పటికీ మార్గదర్శకాలు జారీ చేయకుండా జాప్యం చేయడానికి 317 జీవో ఆధారంగా బదిలీ అయిన ఉపాధ్యాయుల ఆందోళనే కారణంగా చెప్పవచ్చు. ఆందోళన ఫలితంగా మార్గదర్శకాలు జారీ చేయడానికి ఒకవైపు ప్రభుత్వం, మరో వైపు అధికారులు ఆలోచనలో పడ్డారు. 317 జీవో ప్రకారం వేర్వేరు చోట పనిచేస్తున్న భార్యాభర్తలు రాష్ట్ర వ్యాప్తంగా 2100 మంది ఉన్నట్లు సమాచారం. సదరు జీవో ఆధారంగా బదిలీలు కొన్ని జిల్లాల్లో మాత్రమే చేపట్టారు. రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండగా కేవలం 19 జిల్లాల్లో మాత్రమే బదిలీల ప్రక్రియ పూర్తి చేసి జూనియర్‌లకు నష్టం కలిగేలా చేశారని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. స్పౌజ్ సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన మరింత ఉధృతమయ్యే అవకాశాలు లేకపోలేదు. మార్గదర్శకాలు విడుదల కాక ముందే ప్రభుత్వం స్పందించాలంటూ ఉపాధ్యాయులు చేస్తున్న ఆందోళన ఎంత మేరకు సఫలీకృతం అవుతుందో వేచి చూస్తున్నారు. 317 జీవోతో సీనియర్లకు ప్రయోజనం కలగగా జూనియర్లు స్థానిక జిల్లాలను వదిలి స్థానికేతర జిల్లాలకు వెళ్లాల్సి రావడం భాదాకరమని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు. ఇదిలా ఉండగా ముందుగా స్కూల్ అసిస్టెంట్లకు ఆ తరువాత ఎస్‌జిటిలకు పదోన్నతులు కల్పించే యోచనలో ప్రభుత్వం, అధికారులు ఉన్నారు. పదోన్నతుల ద్వారా ఖాళీ అయ్యే స్కూల్ అసిస్టెంట్ పోస్టుల్లో ఎస్‌జిటిలకు పదోన్నతి కల్పించనున్నారు. స్కూల్ అసిస్టెంట్లు ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు పొందనున్నారు. మిగిలిన పోస్టులను డిఎస్సీ ద్వారా భర్తీ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ 317 జీవోతో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు.

# మినీ జాతర పనులు ప్రొగ్రెస్‌గా ఉండాలి

## పనులపై అశ్రద్ధ వహిస్తే బాధ్యత మీదే అవుతుంది

## పనుల్లో ఖచ్చితంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## పనుల పురోగతిని సమీక్షలో తెలిపిన ఆయా శాఖల అధికారులు

## ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, జంపన్నవాగులో నల్లాల ఏర్పాటు

## ఐటిడిఏ పీవో ఆధ్వర్యంలో పనుల పర్యవేక్షణ

## గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

తాడ్వాయి,ప్రభాతవార్త :

ఫిబ్రవరి 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు జరిగే మినీ మేడారం జాతరకు పనులు ప్రొగ్రెస్‌లో ఉండాలని గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆదేశించారు. మేడారంలోని ఐటిడిఏ క్యాంపు ఆఫీసులో జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్య అధ్యక్షతన ఆయా శాఖల అధికారులతో మినీ జాతరపై సమీక్షా సమావేశం సోమవారం నిర్వహించారు. మొదటగా ఆయా శాఖల అధికారులు వారు చేపట్టిన పనుల పురోగతిని సమీక్షలో తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ .. ఇప్పటికే మూడు దఫాలుగా జాతరపై సమీక్షలు నిర్వహించినందున ఆయా శాఖల అధికారులకు సూచించిన అంశాలను తెలిశాయన్నారు. చేపట్టిన పనులలో అశ్రద్ధ వహిస్తే బాధ్యత మీదే ఉంటుందన్నారు. జాతర సమీపించినందున భక్తుల రద్దీ బాగా పెరిగిందని ట్రాఫిక్ జాం కాకుండా పోలీసు శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పటిష్ట భద్రత చర్యలను తీసుకుంటున్నారన్నారు. మిగతా శాఖల అధికారులు కూడా భక్తులకు తగినట్లుగా పనులను అందుబాటులోకి తేవాలన్నారు. పనుల్లో ఖచ్చితంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని గత యాత్ర సందర్భంగా చేపట్టిన పనుల్లో భాగంగా ఆ రోడ్ల నిర్మాణంలో కొట్టుకుపోవడం జరిగిందని, దీంతో భక్తులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. చేసిన పనులే మళ్ళీ మళ్ళీ మరమ్మత్తులు చేపట్టకుండా నాణ్యతగా ఉంటే బాగుంటుందన్నారు. పనులు చేపట్టేందుకు గాను నిధులను ముందుగానే మంజూరు చేశారని, ఇందుకోసం జాతర నిధులను శాఖల వారీగా విభజించి కేటాయించడంలో జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్య, ఐటిడిఏ పీవో అంకిత్ బాధ్యతగా పనిచేశారన్నారు. పనుల పురోగతిని సమీక్షలో తెలిపినందున మిగతా మిగిలిన పనులన్ని 25 లోపున ప్రొగ్రెస్‌లో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, జంపన్నవాగులో భక్తులు స్నానాలు చేసేందుకు నల్లాల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలన్నారు. అంతేకాకుండా పనులన్నింటిని ఐటిడిఏ పీవో ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరుగుతుందన్నారు. చేపట్టిన పనులకు ఏడుగురు అదికారులు పర్యవేక్షణ చేస్తారని, ఎప్పటికప్పుడు పనుల పురోగతిని జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డీపీఆర్‌వో రఫిక్, ములుగు జడ్పీచైర్మన్ కుసుమ జగదీష్, వైస్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, ఎండోమెంట్ ఈవో రాజేందర్, పంచాయతీ రాజ్ శాఖ, రోడ్ల భవనాల శాఖ, విద్యుత్ శాఖ అధికారులు కొలుసం నాగేశ్వరరావు, వేణుకుమార్, ఆర్ అండ్ బీ శాఖ అధికారులు రఘువీర్, వెంకటేశ్వర్లు, నవీన్, మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఆరోగ్య శాఖ అధికారులు అలెం అప్పయ్య, స్థానిక వైద్యబృందం, తహసిల్దార్ ములకనూరి శ్రీనివాస్, ములుగు ఏఎస్పీ కేకన్, పసరా సీ.ఐ శంకర్, తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు, సమ్మక్క సారలమ్మ పూజారులు, సర్పంచ్ చిడెం బాబురావు, ఎంపీపీ గొంది వాణిశ్రీ, పంచాయతీ కార్యదర్శులు డీపీవో వెంకయ్య, జీసీసీ డిఎం ప్రతాప్‌రెడ్డి, ఐటిడిఏ ఏవో దామోదర్‌స్వామి, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.





# సున్నంబట్టికి నష్టపరిహారం చెల్లించాలి

## -సీతమ్మసాగర్ ప్రాజెక్టు ద్వారా గ్రామానికి ముప్పు

## -కలెక్టర్ వద్దసున్నంబట్టి గ్రామస్తుల మొర

దుమ్ముగూడెం,ప్రభాతవార్త ::

దుమ్ముగూడెం వద్ద గోదావరి నదిపై కడుతున్న సీతమ్మసాగర్ ప్రాజెక్టు వల్ల గోదావరి ఒడ్డున ఉన్న సున్నంబట్టి గ్రామం పూర్తిగా ముంపు ఏర్పడుతుందని అధిక వర్షాలు,వరదలు వస్తే ప్రాజెక్టు వల్ల గ్రామం మొత్తం ముంపుకు గురయ్యే అవకాశాలు ఉన్నందున గ్రామస్తులందరికి నష్టపరిహారం చెల్లించి ఎత్తైన ప్రదేశంలో ఇంటి స్థలాలు కేటాయించాలని సున్నంబట్టి గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్‌కు తమగోడును విన్నవించుకున్నారు. ఇటీవల వచ్చిన గోదావరి వరదల్లో తీవ్రంగా నష్టపోయి ఉన్న గ్రామస్తులకు సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే పూర్తిగా నిరాశ్రయులవుతారని ఇంటికి రూ.10లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించి ఎత్తైన ప్రదేశంలో ఇంటి స్థలం కేటాయించాలని వారు కలెక్టర్‌కు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ స్థానిక తహసిల్దార్‌కు ఫోన్‌ద్వారామాట్లాడి సంబంధిత విషయమై పూర్తి నివేదిక పంపించాల్సిందిగా తహసిల్దార్ చంద్రశేఖర్‌ను ఆదేశించారు. స్థానిక సర్పంచ్ జుంజురిలక్ష్మణ్, వెంబరి అర్జున్, చెల్లా వెంకటేశ్వరరావు, జుంజురి జైసింహా, కే.రాజు, గోపమ్మ, పోచమ్మ, రమణమ్మ, నర్స మ్మ, సమ్మక్క, మంగవేణి, సరిత, తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులు బాధ్యతలను మరింతగా పెంచుతాయి

కొత్తగూడెం క్రైం, జనవరి 23 – ప్రభాతవార్త:

పదోన్నతులు మనపై మరింతగా బాధ్యతలను పెంచుతాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. ఏఎస్సై నుంచి ఎస్సైలుగా పదోన్నతి పొందిన ఏడుగురు ఎస్సైలుగా బాధ్యతలు చేపట్టిన వారు ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిశారు. 1984 బ్యాచ్‌కు చెందిన వీరు ఇటీవల ఎస్సైలుగా పదోన్నతి శిక్షణను పూర్తి చేసుకున్నారు. పదోన్నతిపై జిల్లాలో రిపోర్టు చేసిన వీరికి జిల్లాలో పోస్టింగ్‌లు కల్పించడం జరిగింది. పోలీస్‌శాఖలో కానిస్టేబుల్ స్థాయి నుంచి ఎస్సై వరకు పదోన్నతులు పొంది అత్యంత అనుభవాన్ని సాధించడం గొప్ప విషయం అని అన్నారు. నూతనంగా భర్తీ అయిన పోలీసు అధికారులు, సిబ్బందికి విధి నిర్వహణలో వారి అనుభవాలను పంచుకుంటూ క్రమశిక్షణ, విధేయత గురించి నేర్పించాలని సూచించారు.

# రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందాలి



దుగ్గొండి, జనవరి 23, ప్రభాతవార్త

రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను పొందాలని వరంగల్ శాస్త్రవేత్త నర్సయ్య అన్నారు. మండల కేంద్రం రైతు వేదికలో ఎన్ఎఫ్ఎస్ఎం మిషన్ ద్వారా రైతులకు చిరుధాన్యాలపై సాగు పద్దతులపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాలు సాగు చేస్తే అధిక లాభాలు వస్తాయన్నారు. రైతులు జొన్న రాగి, సజ్జ కొర్రలు, వరికెలు, సామలు, వంటి చిరుధాన్యాల వైపు దృష్టి మార్చాలన్నారు. తక్కువ సమయంలో పంట చేతికి వస్తుందన్నారు. ఈ చిరుధాన్యాలు సాగు చేస్తే చీడపీడల సమస్య తక్కువ ఉంటుందన్నారు. చిరుధాన్యాలు సాగు చేస్తే కూలీల ఖర్చు, పెట్టుబడి, శ్రమ తక్కువ కావడంతో పాటు అన్ని నేలలకు అనుకూలంగా ఉంటుందన్నారు. అనంతరం చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడిఎ అవినాష్‌వర్మ, ఏవో దయాకర్, ఎంపిటిసి మోర్తాల రాజు, ఏఈవోలు హనుమంతు, రాజేష్, మదు, మౌనిక, రైతులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎంపిపి విజేందర్**

చెన్నారావుపేట, జనవరి 23, ప్రభాతవార్త

ఆరుగాలం పంటలు సాగు చేసే రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపిపి బాదావత్ విజేందర్ అన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూళన సంస్థ ఆధ్వర్యంలో అక్షయ రైతు ఉత్పత్తిదారుల కేంద్రం ద్వారా త్వరలోనే తేజా మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాయలంలో అధ్యక్షురాలు చిర్ర సృజన అద్యక్షతన మిర్చి రైతుల సమ్మేళనం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు, పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. అలాగే చెన్నారావుపేట ప్రాంతంలో ప్రభుత్వ సహకారంతో ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు అయ్యాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ కేంద్రాలు రైతులకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. రైతుల సమక్షంలోనే కాంటాలు జరిగి వారం రోజుల్లో రైతుల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు జమ అవుతాయన్నారు. ఇలాంటి అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సరిత, ఏపిఎం ఈశ్వర్, వివిధ గ్రామాల రైతులు, బోర్డ్ఆఫ్ డైరెక్టర్లు నారాయణరెడ్డి, కడారి సాయిలు, తిరుమల, అనిత, చిన్ని, వీవోఏలు పాల్గొన్నారు.



# కంటి వెలుగు నిరుపేదలకు వరం



దుగ్గొండి, జనవరి 23, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటివెలుగు నిరుపేదలకు వరం లాంటిదని డాక్టర్ కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కేశవపురం ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు నాలుగో రోజుకు చేరుకుంది. అనంతరం కంటివెలుగు పరీక్షలు నిర్వహించి కండ్ల జోడులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్లల్లో నలకలు పడకుండా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండవులు సురేందర్, కంటివెలుగు డాక్టర్ వనమాల, పవన్‌కుమార్, హెచ్ఇవో సాంబయ్య, పిహెచ్ఎన్ మేరి, సూపర్‌వైజర్ రవీందర్, ఆప్తాలిక్ ప్రసన్నజ్యోతి, ఏఎన్ఎంలు భవాణి, సరస్వతి, హెల్త్ అసిస్టెంట్లు సాయి, రహెమాన్, చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి



దుగ్గొండి, జనవరి 23, ప్రభాతవార్త

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సెర్ప్‌ప్రాజెక్టు మేనేజర్ పవన్‌కుమార్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట మాందపురం, బొబ్బిరోనిపల్లి గ్రామాల్లో సోమవారం ఎంటం ్ప్రైజేస్ కిరాణం షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు సంఘాల నుండి లోన్ తీసుకొని ఎంటర్ ప్రైజేస్ షాపులను పెట్టుకున్నారు. అనంతరం తనిఖీ చేశారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. మహిళలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో ఏపిడి శ్రీనివాస్, డీపీఎం భవాణి, నాన్‌ఫామ్ ఏపిఎం సుధాకర్, ఏపిఎం గుజ్జుల రాజ్‌కుమార్, సీసీ పద్మ, అధ్యక్షురాలు కొలువుల రాదిక, తడుక యాదమ్మ, వీఏలు సంకటి రజిత, తోటకూరి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## గర్భినీస్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

దుగ్గొండి, జనవరి 23, ప్రభాతవార్త



గర్భినీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలని డాక్టర్ కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భినీస్త్రీలకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, పారితోషికం, రవాణా సౌకర్యం ప్రభుత్వమే అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డా.ప్రవీణ్‌కుమార్, హెచ్ఈవో సాంబయ్య, హెచ్‌వి మేరి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐకేఎస్ తెలంగాణ రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

దుగ్గొండి, జనవరి 23, ప్రభాతవార్త



మండల కేంద్రం రైతు వేదిక కార్యాలయంలో ఏఐకేఎస్ తెలంగాణ రైతు సంఘం నూతన క్యాలెండర్‌ను సోమవారం నర్సంపేట ఏడిఎ అవినాష్‌వర్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి ఏవో దయాకర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి, కమిటి సభ్యులు వేములపల్లి ఓదేలు, పేరబోయిన సాయిలు, గటిక స్వామి, శ్రీనివాస్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కంటివెలుగు శిబిరంతో ప్రతి ఇంటికి వెలుగు



నల్లబెల్లి, జనవరి 23, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటా వెలుగులు నింపుతుందని స్థానిక జడ్పిటిసి, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కంటి వెలుగు శిబిరాన్ని పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి పరిశీలించడంతో పాటు స్వయంగా తానే కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం శిబిరానికి సంబందించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో ఐ.ప్రకాష్, స్థానిక వైద్యాధికారి ఆచార్య, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాల్‌నాయక్‌తండాలో సూచిక బోర్డుల ద్వంసం




చెన్నారావుపేట, జనవరి 23, ప్రభాతవార్త

సూచిక బోర్డులు ద్వంసమైన సంఘటన మండలంలోని కాల్ నాయక్‌తండా గ్రామంలో నెలకొంది. పంచాయతీ కార్యదర్శి గొడిశాల వికాస్‌గౌడ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ పరిధిలో జాతీయ ఉపాధిహామి పథకం ద్వారా విలేజ్ పార్కు ఎవిన్యూ ప్లాంటేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనికి సంబందించిన సూచికల బోర్డులను నిర్మించామన్నారు. ఇట్టి బోర్డులను మూడు రోజుల క్రితం కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ద్వంసం చేయడం జరిగిందన్నారు. దీనిపై ఆరా తీసిన ఎలాంటి వివరాలు లభించలేదన్నారు. దీనిపై పోలీసులు స్పందించి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## రాజీవ్‌నగర్‌కాలనిలో మహిళా మృతి

చెన్నారావుపేట, జనవరి 23, ప్రభాతవార్త

మాత్రాలు వికటించి చెన్నారావుపేట గ్రామశివారు రాజీవ్‌నగర్ కాలనికి చెందిన ఓ మహిళా మృతిచెందినట్లు ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు. మృతురాలి తండ్రి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాలనికి చెందిన కన్నం శివరంజిని(28) అనే మహిళా స్థానిక ఆర్ఎంపిని సంప్రదించిందన్నారు. అబార్షన్ కోసం ఇచ్చిన మందులు వికటించడం మూలంగా మహిళా తీవ్ర అనారోగ్యానికి గురైందన్నారు. అదిక రక్తస్రావం కావడంతో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినా ఫలితం లేకుండా పోయిందన్నారు. అనంతరం ఈ నెల 13న ఎంజిఎంలో చేర్పించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతిచెందిందన్నారు. మృతురాలి తండ్రి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నెక్కొండ, జనవరి 23, ప్రభాతవార్త

మండలంలోని పనికర యుపిఎస్ పాఠశాలలో సెల్ఫ్ గవర్నమెంట్ డే నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇవోగా నాలుగో తరగతి విద్యార్థి బండారు రిషి మెడ్మాస్టర్‌గా ఆటో తరగతి విద్యార్థి భూకొండ సాంబశివుడు, గణిత మాస్టర్ ఉపాధ్యాయుడిగా రాచకొండ రాము, సైన్స్ ఉపాధ్యాయులుగా బండారు స్వాతి వ్యవహరించారు. కార్యక్రమానికి పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బండారు యాకయ్య, గ్రామ పెద్దలు పింగిలి మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, అనిత, శ్రీధర్, వెంకటేశ్వర్లు డి.సుకన్య పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలే బిజెపి గెలుపునకు నాంది

## ప్రజలను మోసం చేయడంలో... కేసిఆర్ నంబర్ వన్



**పరకాల, జనవరి 23, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ ప్రబుత్వ వైఫల్యాలే బిజెపి గెలుపుకు నాంది అని, ప్రజలను మోసం చేయడంలో... కేసిఆర్ నంబర్ వన్ అని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు సోమవారం ఆయన నడికూడ, పరకాల, మండలాల్లో పర్యటించి బిజెపి జెండాను ఆవిష్కరించారు. పరకాల పట్టణంలో బిజెపి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం స్థానిక లలితా కన్వెనర్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుంచి సుమారు రెండు వేల మంది మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆధ్వర్యంలో ఈటల కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ కేసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక, ప్రజాసామ్యాన్ని ఖూనీ చేసి రాచరిక వ్యవస్థ నడుపుతున్నారని ఆరోపణలు చేశారు. ఆబ్కారీ శాఖ ఆదాయాన్ని బెల్ట్ షాపుల ద్వారా అమాంతంగా పెంచారన్నారు. అప్పుల్లో, త్రాగుబోతుల్లో... ప్రజలను మోసం చేయడం కేసిఆర్ నెంబర్ వన్ అని వాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ కమ్యూనిస్టులతో పొత్తుపెట్టుకున్నా.. వచ్చే ఎన్నికల్లో బిజెపినే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అంతకు ముందు కూడా కేసిఆర్ నేతలను కొనొచ్చేమోకానీ, ప్రజలను కొనలేరని ఈటెల రాజేందర్ అన్నారు. సీఎం మాదిరిగానే పరకాల ఎమ్మెల్యే కూడా నేనే రాజు అనేలా వ్యవమరిస్తున్నారని... పోలీసులతో ప్రజలను వేధింపులకు గుర్తిచేస్తున్నారని విమర్శించారు. కేసిఆర్ నీచ రాజకీయాలను తెలంగాణ ప్రజలు నమ్మడం లేదని, ఇప్పుడే బీఆర్ఎస్ పేరుతో దేశం మీద పడ్డారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో పోరాట పురిటిగడ్డ పరకాల నుంచి గెలిచి కేసిఆర్‌కు తగిన గుణపాఠం చెబుతామన్నారు. కుటుంబ పాలన, నియంతృత్వ పాలనకు బిజెపి వ్యతిరేకమని ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు. బిజెపి ప్రభుత్వం దేశంలో ఉన్న 28 రాష్ట్రాలలో 18 వాటిలో అధికారంలో ఉందని కావాలని కొంత మంది మతతత్వ పార్టీ అని దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహించారు. కేసిఆర్ తెలంగాణ ప్రజల్ని మోసం చేస్తున్నారని, పెన్షన్ల పేరుతో ప్రతి సంవత్సరం రూ.9వేల కోట్లు కల్యాణలక్ష్మి చెక్కుల పేరుతో రూ.2వేల కోట్లు, రైతుబంధు ద్వారా రూ.9వేల కోట్లు ఇచ్చి మధ్యం ద్వారా రూ.45 వేల కోట్లు దోచుకెళ్తున్నారని ఆరోపించారు. ఈ విషయం తెలంగాణ ప్రజలు గమనించుకోవాలని అన్నారు. ప్రతి రెండు మూడు మందల మందికి ఒక బెల్ట్ షాపు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రిదేనని ఎద్దేవ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజల బతుకులు మారయని యువతకు ఉద్యోగాలు వచ్చాయని కేసిఆర్ ప్రచారం చేశాడు. కానీ ఎక్కడా ఇవి ఏమి జరగేదని చెప్పారు. తెలంగాణ ప్రజలు ఎంతో చైతన్యవంతులని ఈసారి కచ్చితంగా టిఆర్ఎష్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ, పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, ఆర్‌పి.జయంత్‌లాల్, కాచం గురుప్రసాద్, దేవునూరి మేఘనాథ్, కౌన్సిలర్లు, కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, సంఘ పురుషోత్తం, గాజుల నిరంజ్, ఎర్రం రామన్న దుబాసి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణ ఏదీ?

**జరిమానాలకే పరిమితమైన పోలీసులు**
**నిబందనలు అతిక్రమిస్తున్న వాహనదారులు**
**పార్కఇంగ్ స్థలాలకు నోచుకోని పరకాల**

**పరకాల- ప్రభాతవార్త**

పరకాల పట్టణంలోని ప్రధాన రోడ్లు పార్కింగ్‌కు అడ్డాలుగా మారాయి. రోడ్లపై ద్విచక్ర వాహనాల నిలిపివేతతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. వ్యాపారస్థులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై ఎక్కడపితే అక్కడ వాహనాల పార్కింగ్‌తో తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రోడ్ల మధ్యలో వామనాలు నిలిపి గంటల తరబడి వాహనదారులు దుకాణాలు, హోటళ్లలో కూర్చుంటుండటంతో ఇతర వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోంది. ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు చర్యలు తీసుకుంటున్న వాహనదారులు నిబంధనలను అతిక్రమిస్తుండడంతో ఫలితం లేకుండా పోతుంది. ఇటీవల ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులను చల్లాను రాసే వారికే పరిమితమయ్యారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రోడ్లపై వాహనాలు నిలుపకుండా పకడ్బందీ చర్యలు తీసుకోకపోవడం వలన వాహనదారులు ఇష్టారాజ్యాంగా



ఎక్కడపడితే అక్కడ వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. పరకాల పట్టనం ఐదు మండలాలకు కూడలి. ఇక్కడి నుంచి అనేక ప్రాంతాలకు ప్రజలు రాకపోకలకు సాగిస్తుంటారు. దానికి తోడు విక్రయాలు, కొనుగోళ్లు ఉద్యోగాలు, ఉపాధిరిత్యా నిత్యం వందల మంది వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. కాగా పరకాల పట్టణంలో ఎక్కడ పార్కింగ్ స్థలాలు లేవు. దీంతో విధిలేక రోడ్లపైనే వాహనాలను నిలపుతున్నారు. ప్రధానంగా బస్టాండ్ ఎదుట, రోడ్డుపై ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనాలు నిలుపుతున్నారు. అయినా వాహనాల పార్కింగ్, చిరు వ్యాపారుల అక్రమణలు దుకాణాదారుల షెడ్ల నిర్మాణం మూలంగా రోడ్డు మళ్లీ ఇరుకుగా మారింది. రోడ్డుపైనే వాహనాలు నిలుపుతండడంతో వేగంగా వస్తున్న వాహనాలతో ఎప్పుడు ఏ ప్రమాధం చోటు చేసుకుంటుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వెల్లంపల్లిరోడ్డు, జయాథియేటర్ రోడ్డు అసలే ఇరుకు. ఆపై వాహనాల పార్కింగ్, ఆక్రమణలతో ఒక్కోసారి బస్టాండ్ నుండి బయటకు బస్సులు వెళ్లే పరిస్థితి లేకుండా పోతుంది. పరకాల మున్సిపాలిటీలో పార్కింగ్ స్థలాలు ఏర్పాటుకు ఎవరు చొరవ తీసుకోవడంలేదు. పార్కింగ్ స్థలాల ఏర్పాటు మూలంగా ఆదాయం లభించడంతో పాటు ట్రాఫిక్ అంతరాయం తొలుగుతుంది. ఇప్పటికైనా ఆ దిశగా ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు. మున్సిపాలిటీ చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

# జర్నలిస్ట్ కుటుంబానికి పరామర్శ ఐజేయూ నేతలు

**పరకాల, జనవరి 23, ప్రభాతవార్త**

పరకాల అంకేశ్వరరావు అయిలయ్య తండ్రి సమ్మయ్య ఆదివారం రాత్రి మృతిచెందారు. ఈ విషయం తెలుసుకొని టియూడబ్ల్యూజేయూ (ఐజేయూ) పరకాల డివిజన్ నేతలు సోమవారం జర్నలిస్ట్ అయిలయ్య కుటుంబాన్ని పరామర్శించి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మయ్య మరణానికి చిందిస్తున్నామని, కుటుంబ యజమాని మరణిస్తే ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోతుందనీ ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సునుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలని టియూడబ్ల్యూజే అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు నేరేళ్ల పరుశురామ్, బోజా శ్రీనివాస్‌రెడ్డి, బండి కుమార్, గూడెల్లి కార్తిక్, అల్లే రామరావు, దంచనాల రాజు, చిరిపల్లి సత్యం, కోడెపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# పరకాల వార్త

## ఎల్ఐసి ఉద్యోగి శ్రీహరికి రాష్ట్రస్థాయి స్వర్ణ పతకాలు





**పరకాల, జనవరి 23, ప్రభాతవార్త**

ఎల్ఐసి ఉద్యోగి శ్రీహరికి రాష్ట్ర స్థాయి స్వర్ణ పథకాలు సాధించారు. ఈ నెల 21, 22 మెదక్ జిల్లాలోని ఇందిరా గాంధీ అథ్లెటిక్స్ స్టేడియంలో జరిగిన నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి చాంఫియన్‌షిప్-2023 పోటీలలో స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో ఉన్నత శ్రేణి సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న బలబక్తుల శ్రీమరి పాల్గొని రెండు స్వర్ణ పథకాలు కైవసం చేసుకున్నారు. 110 మీటర్ల హర్డిల్స్ విభాగంలో 400 మీటర్ల హరడిల్స్ విభాగంలో రెండింటిలో ప్రథమ స్థానంలో నిలిచి, ఫిబ్రవరి మాసంలో హర్యానా రాష్ట్రంలోని కురుక్షేత్రంలో జరిగే అఖిల భారత జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొన్న అర్హతీలను సాధించారు. రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ లైఫ్‌టైం అధ్యక్షులు మట్టి లక్ష్మణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభుకుమార్‌గౌడ్, శ్రీహరిని అభినందించారు. స్థానిక ఎల్ఐసి పరకాల చీఫ్ మేనేజర్ కెఎస్‌ఇల్లంగోవన్ కార్యాలయంలో సిబ్బందితో కలిసి స్వర్ణ పథకాలు సాధించిన శ్రీహరిని సన్మానించారు. శ్రీహరి ఎల్ఐసి నిర్వహించే స్పోర్ట్స్‌లోనే కాకుండా అవుట్ సైడ్ స్పోర్ట్స్ పోటీలలో అనేక పథకాలు సాధించి ఎందరికిఓ స్పూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. అలాగే ఇతర అసోసియేషన్లు నిర్వహించే రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో స్వర్ణ పథకాలు సాధించడమే కాకుండా, అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొనే అర్హతను సైతం సాధించారు. ఎందరో యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న స్పూర్తినిస్తున్న శ్రీహరిని చీఫ్ మేనేజర్ శాలువాతో సత్కరించారు. ఏడిఎంబి శ్రీనివాసరావు, భగవాన్ కుమార్, వి.చాణక్యగుప్తా, పాపిరెడ్డి, ఏవోలు వి.రాజ్‌కుమార్, ప్రభావతి, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ అరుణ్ మిత్రులు మాట్లాడుతూ స్వర్ణ పథకాలు సాధించి, తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింప చేయాలని ఆకాంక్షను వెలిబుచ్చారు. సిబ్బంది, డెవలప్మెంట్ ఆఫీసర్స్, ఏజెంట్ మిత్రులు పతకాలు సాధించిన శ్రీహరిని అభినందించారు.

## మేడారం విహారయాత్రలో విద్వేషాలు!

**పరకాల- ప్రభాతవార్త**

వారంతా ఆదివారం నాడు మేడారంకు విహారయాత్రకు వెళ్లారు. బయలుదేరేముందు పరకాల నుంచి ఆనందోత్సవాలతో తరలివెళ్లారు. తల్లులకు మొక్కుఉన్న అనంతరం చిన్నగా విందు ఏర్పాటు చేసుకున్నారు. వారంతా పరకాల పురపాలక సంఘం పరిధిలోని 22 కౌన్సిలర్ల స్థానాలకు వాడు కమిటీలకు చెందిన సంభ్యులు కావడం గమనార్హం. వారు బీఆర్ఎస్ పార్టీకి చెందిన వర్గీయులు అవడం విశేషం. వారందరికీ ఇలా విహారయాత్రకు వెళ్లడం సరదాగా గడపడం గతంలో నుంచి అలవాటు. ఇటీవల ఆ పార్టీ మధ్య విభేదాలు నెలకొని దూషించుకోవడం ఆనవాయితీగా మారింది. ఫోన్‌లలో ఒకరికొకరు చులకనగా చేసుకొని మాట్లాడుకోవడం కూడా రివాజుగా మారింది. అయితే మేడారం విహార యాత్రలో ఏర్పాటు చేసుకున్న విందులో సామ్యానికి మించి మధ్యం సేవించడం పాత విషయాలు గుర్తుకు రావడంతో ఒకరికొకరు దూషించుకోవడం జరిగిందని సమాచారం. ఈ క్రమంలో మధ్యం మత్తులో ఒకరిపై మరొకరు చేయి చేసుకోవడంతో తన్నులాట మొదలైనట్లు తెలిసింది. అప్పటికే 22వ వార్డు కమిటీలలో విభేదాలు ఉన్న క్రమంలో రెండు గ్రూపులుగా ఏర్పడి ఒక వార్డు నాయకునిపై దాడి చేసినట్లు పరకాలలో పలువురు బీఆర్ఎస్ వర్గీయులు చర్చించుకోవడం ఇక్కడ విశేషం. మధ్యం మత్తులో వారు తనులాడుకోవడం కౌన్సిలర్లు జీర్ణించుకోలేక పోతున్నారని తెలిసింది.

# అన్ని వర్గాల అభివృద్దే ముఖ్యమంత్రి కేసిఆర్ ధ్యేయం

## -నగర మేయర్ గుండు సుధారాణి



ప్రభాతవార్త ప్రతినిధి–హన్మకొండ: తెలంగాణలో అన్ని సామాజిక వర్గాల అభివృద్ధే ముఖ్యమంత్రి కేసిఆర్ లక్ష్యమని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. పద్మశాలి ఆత్మ గౌరవ భవన నిర్మాణం కోసం హన్మకొండ భీ మారంలో రెండు ఎకరముల స్థలాన్ని కేటాయించినందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్‌రావు, రాష్ట్ర చేనేత జౌళి శాఖ మాత్యులు కేటీ.రామారావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం పద్మశాలి బవన్లో ఆత్మగౌరవ భవన నిర్మాణ ప్రణాళిక సమావేశంలో వారు మాట్లాడుతూ హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి కేసిఆర్ వివిధ సామాజిక వర్గాల వారికి ఆత్మతౌరవ భవన నిర్మాణాల కొరకు స్థలాలు కేటాయిస్తున్నందున హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద వరంగల్‌లో పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన వారు అధికంగా ఉన్నారని వరంగల్‌లో కూడా స్థలాన్ని కేటాయించాలని కోరగా వెంటనే స్పందించి హన్మకొండ భీమారం శివారులో చింతగట్టు కెనాల్ పక్కన మేయిన్‌రోడ్డులో రెండు ఎకరాలు కేటాయించారన్నారు. ఈ యొక్క స్థలాన్ని రెవిన్యూ ఇరిగేషన్, ఎన్ఆర్ఎస్‌పి, జిల్లా కలెక్టర్ సమన్వయంతో చేసుకొని సర్వే చేశాక స్వాధీనం చేశారని తెలిపారు. ఈ స్థలంతో అంతర్జాతీయ ప్రమాణాలతో పద్మశాలి సామాజిక వర్గానికి వివిధ వర్గాల వారికి ఉపయోగపడే విధంగా పద్మశాలి ఆత్మగౌరవ భవన నిర్మాణం చేపట్టాలని, ఇందులో ఈ నిర్మాణానికి సంబంధించి ఆర్థిక కమిటీ, కన్స్ట్రక్షన్ కమిటీ, ఆర్గనైజింగ్ కమిటి, యూత్ కమిటి, ఆడిట్‌కమిటీ, ప్రోగ్రామ్స్ కమిటీ, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ కమిటీ తదితర కమిటీలను వేసుకొని ఈ భవన నిర్మాణంలో ముందుకు వెళ్లాలని సమావేశంలో హాజరైన పెద్దల ందరికి వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సాంబారి సమ్మారావు, మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, పద్వశాలి సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ వర్నాల నరేందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడెపురవీందర్, కాకతీయ యూనివర్సిటి ప్రొఫెసర్ డా.గడ్డం భాస్కర్, పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు గుండేటి నరేంద్రకుమార్, గుండు చందన, పూర్ణచందర్, పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి గోరంటాల రాజు తదితరులు పాల్గొన్నారు.

### వేములను సన్మానించిన పద్మశాలి సంఘం నేతలు...

ఇటీవల గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా గెలుపొందిన వేముల నాగరాజును మేయర్ గుండుసుధా రాణి, మాజీ జడ్పి చైర్మన్ సాంబారి సమ్మారావు, గుండు ప్రభాకర్, కార్పొరేటర్లు నరేందర్, చందన, పూర్ణచందర్ సన్మానించారు.

# మండలంలోని ప్రభుత్వ భూములను కాపాడాలి

## జిల్లా అదనపు కలెక్టర్‌కు పిర్యాదు చేసిన నాయకులు



హసన్‌పర్తి ప్రభాతవార్త జనవరి 23: మండలంలోని ప్రభుత్వ భూములను కాపాడాలని మండలంలోని ప్రజా సంఘాల నాయకులు వివిద పార్టీల నాయకులు సోమవారం గ్రీవెన్ సెల్‌లో జిల్లా అదనపు కలెక్లర్ జి.సంధ్యారాణికి పిర్యాదు చేసి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లాపూర్ 65వ డివిజన్‌లోగల 246 భై1లో గల చేపల భావిని అప్పుడున్న చకిలం రాజలింగం గ్రామ అభివృద్ధికోసం ప్రజా ప్రయోజనాల దృష్ట్యా దానం చేశారని తెలిపారు. ఆ స్థలంలో అప్పటి అదికారులు నాయకులు ప్రభుత్వం నిధులతో ఒక గోదాం, చేపల పెంపకం కేంద్రం చెరువు, చేపల భౌజులు మంచినీటి రాతి కట్టడవ బావిని నిర్మించారు. కాలగర్భంలో చేపల చెరువు మూతపడడం, గ్రామానికి మంచి నీటా ఎద్దడి ఏర్పడడంతో కార్పోరేషన్ నిధులతో అట్టి భావులను పూడిర తీయించి ఎల్లాపూర్ గ్రామానికి మంచి నీటి సమస్యనుండి కాపాడారు. ఇప్పటికి గ్రామంలోని కొన్ని కాలనీలకు ఆ భావినుండి పైపు లైన్ నిర్మించి ఉందని అలాంటి ప్రభుత్వ ప్రజల ఆస్థిని కొంత మంది భూకబ్జాదారులు నకిలీ పత్రాలు సృష్టించి ధరణీలో అనధికారికంగా రికార్డే మార్చుకుని కబ్జాకు పాల్పడ్డారని అవేధన వ్యక్తం చేశారు. ఆరు దశాబ్దాలుగు ఆ భావి గోధా స్థలాలు ప్రభుత్వంకు సంబందించినవే నని మండలంలోని అందరికి తెలుసని అయినా అదికారుల, రాజకీయ నాయకుల అండదండలతో ఆక్రమిస్తున్నారని అన్నారు. గ్రామ ప్రజల దాహం తీర్చదానకి ఉపయోగ పడే భావులును కాపాడాలని హన్మకొండ జిల్లా అదనపు కలెక్లర్‌కు పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు రేణుకుంట్ల దుర్గా ప్రసాద్, ఉపాధ్యాక్షుడు ఎర్ర చేరాలు, కోశాధికారి ఎర్ర నాగరాజు, కుమార స్వామి పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## రాష్ట్ర క్వాలిటీ కంట్రోలర్ పరిశీలకులు డా.చుక్కయ్య



కమలాపూర్ ప్రబాతవార్త జనవరి 23: అందుత్వ నివారణ కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర క్వాలిటీ కంట్రోలర్ పరిశీలకులు డా.చుక్కయ్య పిలుపునిచ్చారు. సోమవారం మండలం కేంద్రంలోని మాదన్నపేట, భీంపల్లి గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమానికి ఆయన మఖ్య అతిదిగా పాన్గొన్నారు. కెసిఆర్ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంతో మానవ శరీరంలో జ్ఞానేంద్రియాలు అతి ముఖ్య మైనవని 18 సంవత్సరాలు పై బడిన యావత్తు తెలంగాణ ప్రజానీకం వినియోగించు కోవాలని అన్నారు. పేదల దృష్టి లోపాన్ని నివారించి భవిష్యత్తులో అందుత్వం లేకుండా నివారించాలని అందుకే కంటి వెలుగు కార్యక్రమాన్ని వినిచోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.హర్షినిప్రియ. డా.పద్మశ్రీ, డా.శివకుమార్, డా.జై మౌనిక, డా.రేణుక, ఆప్తలిక్ ఆఫీసర్ ఆర్.ప్రకాశ్, ఎంఎచ్‌వో కె.రమేశ్, పిహెచ్ఎప్‌జె దయామని, హెల్త్ సూపర్‌వైజత్లు సహెచ్ శోభ, విప్లవ్ కుమార్, మేరీ విజయ. పి.వెంకరమణారెడ్డి, ఎన్,కనకలక్ష్మి, హెల్త్ అనిస్టెంట్ ప్రభాకర్, తదితర సబ్బంది పాల్గొన్నారు.




# గౌరవెల్లి ప్రాజెక్టు పనులకు నిర్వాసితులు సహాకరిస్తున్నారు.

## హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్ బాబు




భీమదేవరపల్లి ప్రబాతవార్త జనవరి 23: గౌరవెల్లి ప్రాజెక్టు పనులకు నిర్వాసితులు సహాకరిస్తున్నారని హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్ బాబు, జడ్పి చైర్మన్ మారపెల్లి సధీర్‌బాబు లు అన్నారు. సోమవారం మండల తహశీల్దార్ కార్యలయంలో ఎమ్మార్వో ఉమారాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి వారు ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. ఈ సంధ్బంగా మండలంలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు, షాధీమభారక్ చెక్కులు పంపిణి చేశారు. పేదింటి ఆడబిడ్డలకు ఈ సంక్షమ పథకాలు గొప్ప వరం అని వీటితో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పక్షపాతి అని నిరూపించు కున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధికి కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాడని దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని అన్నారు. గత ప్రభుత్వాలు పట్టిచ్చుకోని గౌరవెల్లి ప్రాజెక్టుకోసం తెలంగాణ ప్రభుత్వ మందుకు వచ్చిందని అందుకు స్థానిక ప్రజలు సహాకరిస్తున్నారని అన్నారు. మండల రైతాంగానికి నీరు అందించాలనే ఉద్దేశంతో పనులు వేగం వంతం చేసి పొలాలకు నీటిని విడుదల చేశామని తెలిపారు. ఈ కార్యమ్రంలో ఎంపిపి జక్కుల అనిత రమేవ్, జడ్పిటిసి వంగ రవి, ఎంపిడివో ఎల్ బాస్కర్, జిల్లా కోఆప్షన్ సభ్యులు షరీపుద్దీన్, ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు మండల సరేందర్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాజిరెడ్డి, మల్కనూర్ సర్పంచ్ మాడుగుల కొంరయ్య, స్తానిక సర్పంచ్ స్వాతి నాగరాజు, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు మార్పటి మహెందర్ రెడ్డి, రత్నగిరి సర్పంచ్ వంగ సరేశ్, మాణిక్యాపూర్ సర్పంచ్ వేల్పుల రవి మండల గ్రామాల ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియూ టిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



వేలేరు ప్రభాతవార్త జనవరి 23: మండల విద్యా వనరుల కేంద్రం వేలేరులో పిఆర్‌టయు టిఎస్ వేలేరు శాఖ అధ్యక్షులు వి,రవిందర్ రెడ్డి, ప్రదాన కార్యదర్శి యెర్ర తిరుపతిల ఆద్వర్యంలో పిఆర్‌టియు టిఎస్ 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేశారు. ఈ సంధర్భంగా రవిందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాద్యాయ బదిలీల్లో అందరికి అవకాశం కల్పిస్తూ జిరో స్టాండింగ్ అమలు చేయాలని పెండింగులో ఉన్న 3డిఏలను వెంటనే చెల్లించాలని కెజిబివి సిఆర్టీలకు పేస్కేల్ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జెడ్పిహెచ్ఎస్ ఎర్రబెల్ల ఫిజికలన సైన్స్ స్కూల్ అసిస్టెంట్ డా.మన్మోహన్, జెడ్పిహెచ్ఎస్ వేలేరు మ్యాథ్స్ స్కూల్ అసిస్టెంట్ భూక్య సారయ్యలు పిఆర్‌టియులో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాద్యాక్షుడు ఎం.శ్రీను విద్యానంద్, రాష్ట్ర నాయకులు ఎన్.ప్రవాణ్ కుమార్, డి.నవీణ్ కుమార్. టి.హున్యా నాయక్, బి.లీలారాణి, జిల్లా నాయకులు పి.వెంకటేశ్వర్లు, జె.స్వరూప, జెడ్పిహెచ్ఎస్ ప్రదానోనాద్యాయులు పి.నాగకుమారి, ఎంపిఎస్ ప్రదానోనాద్యాయులు బి.లీలాబాయి, అనంతుల శ్రీనివాస్, మహిపాల్, వి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో 30శాతం నిధులను వ్యవసాయ రంగానికి కేటాయించాలి

**నర్సంపేట, జనవరి 23, ప్రభాతవార్త**

దేశ వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు కేంద్ర బడ్జెట్లో కనీసం 30 శాతం నిధులు కేటాయించాలని ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వల్లెపు ఉపేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతుల పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వ 3 రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకునే సందర్భంలో రైతులకు 21 నవంబర్ 2021న రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. అందుకోసం జనవరి 26న జిల్లా కేంద్రాల్లో జరుగు వాహనాల ర్యాలీలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం అఖిల భారత రైతు సమాఖ్య(ఏఐకెఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ నర్సంపేటలో జరిగింది. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్, వల్లెపు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించే చట్టం చేయాలని దీని కోసం రైతు సంఘాల ప్రతినిధులతో కూడిన కమిటీని నియమించాలని, వ్యవసాయ పంటల ధరల ప్రకారం పెట్టిన పెట్టుబడిలో 80 శాత కూడా రైతులకు రాక రుణగ్రస్తులవుతున్నారని అందువలన రైతుల రుణాలను రద్దు చేయడానికి పార్లమెంట్‌లో రుణ విమోచన చట్టం చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అటవీ చట్టం ప్రకారం అర్హులైన అందరికీ హక్కు పత్రాలు, కౌలు



రైతులకు రుణార్హత కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్లో కనీసం 30శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. జనవరి 26న జరిగే మోటారు సైకిల్ రైతుల ర్యాలీలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి, నాయకులు పరికరాల భూమయ్య, కర్ర రాజిరెడ్డి, మంద భద్రయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

**నర్సంపేట, జనవరి 23, ప్రభాతవార్త**

మోడీ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఐ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఆరెల్లి కృష్ణ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటి నుండి అన్ని వర్గాల ప్రజలపై ప్రగశీల శక్తులపై ప్రజాస్వామిక న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఆరెల్లి కృష్ణ అన్నారు. సోమవారం స్థానిక సిపిఐ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరేల్లి కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వ ఏర్పడినప్పటి నుండి పాసిస్టు ప్రమాదం ఎన్నో రేట్లు పెరిగింది. ముస్లిం క్రిస్టియన్ దళితుల



ఆదివాసీలు మహిళలపై దాడులు హత్యలు పరస్పరంగా కొనసాగుతున్నాయి. అబద్ధాల వక్రికరణ కట్టుకథలు ప్రచారం చేయడం ముస్లింలను లక్ష్యంగా చేసుకొని ప్రజల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టడం జరుగుతుంది. ఆ ఉద్రిగతలను సాగుగా చూపి హిందువులను సంఘటితం చేయడం ఒక విధానంగా కొనసాగుతుంది. అందులో భాగంగానే మొన్నటికి మొన్న పాఠ్యపుస్తకాలలో చేసినారు, అంతటితో ఆగకుండా దేవుని గుడిలోకి బలవంతంగా తీసుకుపోయి ఆయనకి బొట్టు పెట్టి ఆయనను అనేక రకాలుగా మానసిక దాడులకు పూనుకోవడం జరిగింది. అంతటితో ఆగకుండా ఆయన చేత బహిరంగ క్షమాపణలు చెప్పించే స్థితికి పోవడం జరిగింది. దాడుల పరస్పరంను వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు జక్కుల తిరుపతి, గట్టి కృష్ణ సారంగపాణి, పివైఎల్ నాయకులు ధనసరి సరేష్, సుమన్, భిక్షపతి, అశోక్, ఏఐకెఎంఎస్ నాయకులు మల్లయ్య, వీరస్వామి, సాంబన్న, ఐఎఫ్‌టీయు నాయకులు కుమార్, ఐలన్న, పివోడబ్ల్యూ నాయకులు పూలక్క, చైతన్య, సరోజన, పిడిఎస్‌యు జిల్లా నాయకులు గుర్రం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత స్వాతంత్ర సంగ్రామంలో సజీవ సైనికుడు నేతాజీ



**నర్సంపేట, జనవరి 23, ప్రభాతవార్త**

భారత స్వాతంత్ర సంగ్రామంలో నేతాజీ సజీవ సైనికుడని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సుభాష్ చంద్రబోస్ 125వ జయంతి సందర్భంగా సుభాష్ యూత్ ప్రెసిడెంట్ మాజీ సొసైటి వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో నర్సంపేట లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, ఓబీసీ జిల్లా వైస్ చైర్మన్ మేరుగు సాంబయ్య, సీనియర్ నాయకులు లాక్కార్సు రమేష్, మాదాసి రవి, బాణాల శ్రీనివాస్, 10వ డివిజన్ అధ్యక్షులు మోటం రవికుమార్, 13వ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ బాబా, నాయకులు దండెం రతన్‌కుమార్, పాలాయి గోవర్ధన్, పాలాయి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో...**

పనికర పాఠశాలలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. నేతాజీ చిత్రపటానికి హెడ్మాస్టర్ సత్యనారాయణ ఎస్ఎంసి చైర్మన్ బండారు యాకయ్య పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా నేతాజీ జీవిత చరిత్రను ఉపాధ్యాయులు కే.వెంకటేశ్వర్లు, డీ.సుకన్య అనిత విద్యార్థులకు వివరించారు.

**దుగ్గొండిలో....**

సుభాష్‌చంద్రబోస్ ఆశయాలను కొనసాగించాలని ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో సుభాష్‌చంద్రబోస్ 126వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుభాష్‌చంద్రబోస్ స్వాతంత్ర్యపోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, రాజు, సుకుమార్, సోమారాణి, సురేష్, కోటి, బషీర్, కిరణ్, రమేష్, సుభాష్, కృష్ణమూర్తి, సతీష్, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విద్యార్థులకు ఉపయోగం

**నల్లబెల్లి, జనవరి 23, ప్రభాతవార్త**

పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తే విద్యార్థులకు విరామ సమయంలో ఎంతో ఉపయోగపడుతాయని జేడి ఫౌండేషన్ కన్వీనర్ డాక్టర్ కవిత పేర్కొన్నారు. మండలంలోని మేడపల్లి గ్రామంలో ఎంపిపిఎస్ విద్యార్థులకు లైబ్రేరికి సంబందించిన పుస్తకాలతో పాటు ఆట వస్తువులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.కృష్ణమూర్తి అధ్యక్షతన సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా



డుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమమైన విద్యాభోదన సరిపడనంత సంఖ్యలో ఉపాధ్యాయులు లేకపోవడంతో విరామ సమయాన్ని ఉపయోగించుకోవడానికి లైబ్రేరిలోని పుస్తకాలు తోడ్పాటును అందిస్తాయన్నారు. ఈ ఉద్దేశంతోనే చైల్డ్‌ఫౌండేషన్ అందించిన పుస్తకాలను, ఆట వస్తువులను పాఠశాలకు అందించినట్లు ఆమె పేర్కొన్నారు. అనంతరం చిత్రలేఖనం, వివేకన ందుని గణతపై ఉపాన్యాస పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది నకిరెడ్డి మహేందర్, రాజన్న పాల్గొన్నారు.




# పవన్ స్కిన్ అండ్ కాస్మటాలజీ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నర్సంపేట, జనవరి 23, ప్రభాతవార్త**

పవన్ స్కిన్ అండ్ కాస్మటాలజీ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ విద్యాసాగర్ అండ్ విద్యారెడ్డి సారథ్యంలో సోమవారం నర్సంపేట పట్టణ కేంద్రంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పవన్ స్కిన్ అండ్ కాస్మటాలజీ హాస్పిటల్‌ను ప్రారంభించారు. అత్యాధునిక మెడికల్ ఎక్విఫ్మెంట్స్‌తో ప్రారంభమైన స్కిన్ అండ్ కాస్మటాలజీ సెంటర్‌ను అందుబాటులోకి డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి తీసుకొచ్చారు. నర్సంపేట వైద్య చరిత్రలో మరో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. అనేక రకాల స్కిన్ డీసీజెస్ మరియు శారీరక సౌందర్యానికి సంబంధించిన చికిత్సలను అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజని కిషన్, వైస్ చైర్మన్ మునిగాల వెంకట రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట నారాయణ గౌడ్, నాయకులు రాయుడి రవీందర్ రెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ మరియు అన్ని మండలాల ఎంపీపీలు, జెడ్పిటీసీలు, నియోజకవర్గ స్థాయి నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన కస్తూరిబాయి మహిళ మండలి నూతన కార్యవర్గం



**నర్సంపేట, జనవరి 23, ప్రభాతవార్త**

కస్తూరిబాయి మహిళా మండలి నూతన కార్యవర్గం సోమవారం నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిని, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్నని నర్సంపేట మున్సిపల్ చైర్మన్ గుంటి రజనీ కిషన్‌తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కార్యవర్గాన్ని అభినందించి మాట్లాడుతూ మహిళా చైతన్యం కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, దాని కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న మహిళా మండలి నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. మహిళలంతా ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, మున్సిపల్ చైర్మన్ గుంటి రజనీ కిషన్, కౌన్సిలర్ దార్ల రమాదేవి, మహిళా మండలి అధ్యక్షురాలు గుర్రపు అరుణని శాలువాతో సన్మానించి పూల మొక్క బహుకరించారు. కార్యవర్గ సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబాయి మహిళా మండలి అధ్యక్షురాలు గుర్రపు అరుణ, ప్రదాన కార్యదర్శి నల్ల భారతి, కోశాధికారి గుడిపూడి అరుణ, సలహాదారులు పెండెం రాజేశ్వరి, నాంపల్లి విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు గన్నోజు జయప్రద, పాలడుగు అన్నపూర్ణ, సహాయ కార్యదర్శులు వేములపల్లి ఉమాదేవి, ఉగ్గిడి శ్యామల, బత్తిని శిరీష, కార్యవర్గ సభ్యులు నల్ల తేజమ్మ, చింతల కళావతి, గన్నోజు కవిత ఉన్నారు.

# ఆలయ ప్రతిష్టపై మంత్రి ఎర్రబెల్లి సమీక్షా

పర్వతగిరి, జనవరి 23, ప్రభాతవార్త

పర్వతగిరి మండలంలోని పర్వతాల శివాలయ పున:ప్రతిష్ట కార్యక్రమంపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌లు జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 26, 27, 28వ తేదిల్లో అంగరంగ వైభవంగా మూడు రోజుల పాటు నిర్వహించనున్న దేవాలయ ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఏలాంటి ఆటంకాలు లేకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలతో పూర్తిచేయాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పూర్తి ఏర్పాట్లను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, దేవాలయ కమిటి, సిబ్బంది పాల్గొన్నారు.



# దుర్గమ్మతల్లి ఆశిస్సులు అందరిపై ఉండాలి: ఎమ్మెల్యే పెద్ది



నల్లబెల్లి, జనవరి 23, ప్రభాతవార్త

అనారోగ్య పరిస్థితులు ప్రకృతి వైపరిత్యాలు జరుగకుండా ప్రజలపై దుర్గమ్మ ఆశిస్సులు ఉండాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మేడపల్లి శివారు లక్ష్మీతండాలో దుర్గమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది దుర్గమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేయడంతో పాటు పీఠాధిపతితో ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుర్గమ్మతల్లి దీవెనలతో పాడిపంట సమృద్ధిగా పెరిగి అన్నదాతలు, రైతు కూలీలు సుభిక్షంగా ఉండాలని ఆ తల్లిని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం దుర్గమ్మతల్లి ఆలయ అభివృద్ధికి తన సొంత నిధుల నుండి ఐదు లక్షల రూపాయలు ఇస్తానని ఆయన హామీ ఇచ్చారు. వీరి వెంట స్థానిక సర్పంచ్ లావుడ్య తిరుపతి, టిఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, కులపెద్దలు, గ్రామస్తులు పార్టీ నాయకులు వివిధ సంఘాల నాయకులు పీఠాధిపతి, ప్రతిష్టాపన పురోహితులు పాల్గొన్నారు.

# సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో సివిక్ యాక్సన్ ప్రోగ్రామ్

ఏటూర్‌నాగారం, జనవరి 23, ప్రభాతవార్త:

ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో సీఆర్‌పీఎఫ్ బి/39 బెటాలియన్ సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్‌ను సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన 127 మందికి వ్యవసాయ పనిముట్లు, 42 మందికి ఆర్గానిక్ ఫర్టిలేజర్స్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో ఏటూర్‌నాగారం ఏఎస్పీ అశోక్ కుమార్, సీఆర్‌పీఎఫ్ డీఎస్పీ గైధాన్, ఎస్ఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.



# గొల్ల కురుముల సంక్షేమానికి పెద్దపీట

**-ఎంపిపి జినుగు అనిమిరెడ్డి -జిఎంపిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ**



రాయపర్తి, జనవరి 23, ప్రభాతవార్త

గొల్ల కురుమల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఉచితంగా గొర్రెలను పంపిణీ చేస్తుందని అన్నారు. త్వరలోనే రెండో విడుత పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ టిసి రంగుకుమార్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మూడవ నర్సింహ నాయక్, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎస్ఐ బండారి రాజు, ఎంపిటిసిలో పూర్వ అధ్యక్షుడు ఐత రామచందర్, గొల్ల కురుమల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, గౌరవ అధ్యక్షుడు బందెల బాలరాజు, మండల అధ్యక్షుడు చందు మల్లేష్‌యాదవ్, నాయకులు బండి లింగయ్య, రామారావు, చందు రాముయాదవ్, చిన్నాల ఉప్పలయ్య, రాజు, కుంట రాంబాబు, రాజు, రాంబాబు, పోగులకొండ వేణు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీ కొట్టిన కారు

**ఇద్దరి పరిస్థితి విషమం**

రాయపర్తి, జనవరి 23, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామశివారులో ప్రమాధవశాత్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఢీకొట్టిన కారు ఇద్దరి పరిస్థితి విషమం విషయాన్ని తెలుసుకున్న స్థానికులు బాధితులను ఆసుపత్రికి తరళించారు.



# ములుగు వార్త

## నేతాజీ స్పూర్తితో విద్యార్థులు అభివృద్ధి చెందాలి

**స్వాతంత్ర్య పోరాటంలో ఆయన కీలకం**

**ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించిన సుభాష్ చంద్రబోస్**

**జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు**



వెంకటాపూర్, జనవరి 23, ప్రభాతవార్త :

స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను విద్యార్థులు స్పూర్తిగా తీసుకొని ముందుకు పోవాలని వెంకటాపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని సోమవారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బాబురావు ఆధ్వర్యంలో నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారిని గడగడలాడించిన వీరుడని ఆయన తెలిపారు. బ్రిటిష్ సైన్యాన్ని ఎదుర్కొనేందుకు సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి సైన్యాన్ని తయారు చేసి పోరాడారని అన్నారు. విద్యార్థులు నేతాజీతో పాటు జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకొని మంచి భవిష్యత్తును రూపొందించుకోవాలని ఆయన కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని, కష్టపడి చదివి దేశానికి సేవ చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సతేంద్రం, ఉపాధ్యాయులు చెవుల మహేష్, అంబేద్కర్, శ్రీనివాస్, నాగేందర్, రికార్డ్ అసిస్టెంట్ సత్యం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జంగాలపల్లి పాఠశాలలో నేతాజీ జయంతి



ములుగు, జనవరి 23, ప్రభాతవార్త :

ములుగు మండలంలోని జంగాలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సమిండ్ల వీరెందర్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో కీలకంగా పోరాడిన యోధుడని ఆయన తెలిపారు. క్విట్ ఇండియా ఉద్యమంలో ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి బ్రిటిష్ వారితో పోరాడిన విధానం గురించి సోషల్ ఉపాధ్యాయుడు ఆర్. క్రిష్ణమూర్తి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్. రవీందర్, బి. సుధాకర్, బి. వీరభద్రయ్య, కె. అరుణ కుమారి, ఎల్. విజయ, మహేందర్, ఇ. మల్లయ్య, వసంత తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

## మండల అధికారులపై ఎ ంపీటీసీల అలక...

## ఎంపీడీవో,ఎంపీటీసీలను సమన్వయ పర్చిన ఎంపీపీ

**ఐనవోలు,జనవరి23,ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సోమవారం సాదాసీదాగా జరిగింది. సమావేశానికి మొత్తం 22 వివిధ శాఖలకుగాను 16శాఖలు హాజరు కాగా సభ అనుకున్న సమయానికి కాకుండా ఆలస్యంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లోని ఉన్న సమస్యల ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. గ్రామాలకు మండల అధికారులు వచ్చిన సమయంలో ఎంపీటీసీలకు కనీస గౌరవ మర్యాదలతో పాటు సమాచారం ఇవ్వకపోవడం సరైందికాదన్నారు. అందుకే సభను బహిష్కరించి అధికారులపై కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తామని ఎంపీటీసీలు పట్టుబడితే మళ్లీ పునరావృత్తం అయినప్పుడు చూద్దామని వారికి సర్దుచెప్పడంతో సమావేశానికి హాజరయ్యారన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ఎంపీటీసీలకు అధికారులు గౌరవం ఇవ్వాలని కోరారు. జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు మాట్లాడుతూ ప్రజలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ నూతన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. మండల అధికారులు ఎంపీటీసీలకు కనీస గౌరవం ఇవ్వడం లేదని సభను బహిష్కరించాలని నిర్ణయించుకోగా ఎంపీడీవో, ఎంపీటీపీలను ఎంపీపీ సమన్వయ పర్చగా సభ సాగింది. ముందుగా ఇప్పటి వరకు మండలంలో 12,736 పట్టాదారు పాసుపుస్తకాలు రాగా రైతుబంధు రూ.11.64వేల పైచిలుకు రైతుల ఖాతాల్లో పడ్డాయని ఏవో అడప కవిత తెలిపారు. ఐకేపీ ఏపిఎం రాజ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 925 స్వయం సహాయక సంఘాల్లో 10,423మంది మహిళ భాగస్వాములు ఉండగా 36 గ్రామైక్యసంఘాలు పని చేస్తున్నాయన్నారు. పీఎంఎఫ్‌ఎఫ్‌పి ఎంటర్ ప్రైజెస్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కింద స్వీట్స్ షాపులు, బేకరిలు, ఫుడ్‌కు సంబంధించిన వ్యాపారాలు చేస్తున్న వారికి సిడి క్యాపిటల్ కింద రూ.40వేలు ఇవ్వడం జరుగుతుందని డిపిఆర్ తయారు చేసి వ్యాపారాన్ని విస్తరించుటకుగాను 5 నుండి 10లక్షలు 35శాతం సబ్సిడీ 65శాతం బ్యాంకు నుండి రుణాలు ఇవ్వడం జరుగుతుందనా న్నరు. ఈ స్కీంకు మహిళా సంఘాల సభ్యులతో పాటు ఇతరులు కూడా అర్హులన్నారు. ఆయా శాఖల అధికారులు తమ నివేదికను చదవి వినిపించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ తంపుల మోహన్, ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీవో రఘుపతిరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రంధాలయ సేవలను వినియోగించుకోవాలి

## జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు



**మహబూబాబాద్ రూరల్, జనవరి 23, ప్రభాతవార్త:**

గ్రంధాలయ సేవలను పాఠకుల చెంతకు తీసుకెళ్లే విధంగా కృషి చేస్తున్నామని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యాలయంలో పాలకమండలి సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రంధాలయంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించడమే కాకుండా పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను సిద్ధం చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంధాలయం 7:30 ని॥లకు ప్రారంభించి రాత్రి 10:00 గంటల వరకు తెరచి ఉంటుందని, గ్రంధాలయాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు నిమ్మల శ్రీనివాస్, సామాజిక సేవా సభ్యులు పెద్ది సైదులు, గ్రంధాలయ అధికారి శ్రీలత, విద్యాధికారి శ్రీరాములు, పౌర సంబంధాల శాఖాధికారి శ్రీనివాస్, రుద్రారపు వీరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ పండ్, కళ్యాణ షాదీముభారఖ్ చెక్కుల పంపిణీ



**ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 23:**

మండలంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి మేకల స్వప్న అధ్యక్షతన నిర్వహించిన సిఎం రిలీఫ్ పండ్, కళ్యాణ లక్ష్మి షాదీముభారఖ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్ బాబు, హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ మారెపల్లి సధీర్ కుమార్‌లు ముఖ్య అతిదిగా పాల్గొనా లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు ఈ సంక్షమ పథకాలు గొప్ప వరం అని వీటితో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పక్షపాతి అని నిరూపించు కున్నారని అన్నారు. 23మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చుక్కులు, 25మంది లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సమారు 14కోట్ల రూపాయల వరకు పంపిణీ చేసిలట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి తంగెడ నగేశ్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవిందర్ గౌడ్, బిఆర్‌ఎస్ మండల పార్టీ అద్యక్షుడు గొడిశాల సమ్మయ్య గౌడ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు బూరుగుల రామారావు, ఎంపిటిపిల ఫోరం మండలాధ్యక్షుడు కడారి రాజు, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు పోరెడ్డి వీరెందర్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి, స్థానిక సర్పంచ్ నిరంజన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ తంగెడ మహెందర్, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు గొల్లె మహెందర్, ఎంపిటిసి చెవుల కొంరయ్య, యశోధ రాజేశ్వర్‌రావు, ఎల్కతుర్తి మండల సోషల్ మీడియా మండల కన్వీనర్ గుండేటి సతీష్ ఎంపిటిసి తూర్పాటి సునీత, తహశీల్దార్ రవిందర్ రెడ్డి వివిద గ్రామాల మండల శాఖ నాయకులు అదికారులు పాల్గొన్నారు.

# తపాల విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

**ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 23:**

మండలంలోని తపాల విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం శ్రీ గిరీంద్ర స్వామి దేవస్థానం కోత్తగట్టు నందు అంగరంగ వైభవంగా నిర్వహంచారు. ఈ సంధర్భంగా ఇస్కాన్ బృందం గీత ప్రవచన భజన కార్యక్రమవాలు ఉద్యోగ నిర్వహనలో ఎదురైన సమస్యలు అనుభూతులు గుర్తు చేసుకున్నారు. వీరిగో విశ్రాంత ఉద్యోగి మురళి మధు పాడిన పాటలతో అందరిలో ఉత్తేజాన్ని నింపిన అనంతరం పలువురికి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యోగులు శ్రీఎం లక్ష్మీపతి, ఎ.రాజిరెడ్డి, టి.రామస్వామి, పి.మహెందర్ రాజు, పి.జలపతి రావు, వై.చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్లలో నేరాల సంఖ్యను తగ్గించాలి

## జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్



**మహబూబాబాద్, ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో నేరాల సంఖ్యను తగ్గించే విధంగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులలో పూర్తి విచారణ చేసి కోర్టులో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. జిల్లాలో నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాన్ని గుర్తించాలని, క్రిమినల్స్, రౌడీషీటర్ల కార్యకలాపాలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతూ ఎలాంటి సంఘ విద్రోహకమైన చర్యలకు పాల్పడకుండా ఉండేటట్లు చూడాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులను వేగంగా దర్యాప్తు చేయాలని, జిల్లాలో మహిళలు, పిల్లల పట్ల జరిగే నేరాలను త్వరితగతిన గుర్తించి కేసులను నమోదు చేయాలన్నారు.

# ఎసిడి చార్జీలను వెంటనే రద్దు చేయాలి

## బిజెపి మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి

**కమలాపూర్ ప్రబాతవార్త జనవరి 23:**

రాష్ట్ర ప్రభుత్వం విధించిన ఎసిడి కరెంటు అడిషనల్ కన్సెప్షన్ డిపాజిట్ చారీన్జలను వెంటనే రద్దు చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల బిజెపి ఆధ్వర్యంలో కమలాపూర్ సబ్‌స్టేషన్ మందు ధర్నా నిర్వహించి అనంతరం విద్యుత్ శాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ రంగంలో 24గంటల కరెంటు ఉచితంగా ఇస్తున్నామని గొప్పలు చెప్పే కెసిఆర్ రైతులకు ఉచిత కరెంటు ఇవ్వక పోగా మీటరు మీద అదనపు చార్జీలు వసూలు చేస్తూ భారం మోపుతుందని అన్నారు. సంవత్సరం గడవక మందే ఎసిడి చార్జీల పేరుతో ప్రజలపై భారం మోపిందని అక్రమంగా వసూలు చేస్తున్న చార్జీలను వెంటనే రద్దు చేయాలని హెచ్చరించారు. కెసిఆర్ నియంత పోకడతో వ్యవరించడంతోనే రాష్ట్రం అప్పుల పాలు అయ్యిందని ఇలాంటి ముఖ్య మంత్రిని వెంటనే గద్దె దంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, ఒబిసి జిల్లా అధ్యక్షుడు ఏలిమి మహాజన్, జిల్లా కిసాన మోర్చా ప్రధాన కార్యదర్శి రేఖం శ్రీనివాస్, ప్రదాన కార్యదర్శి భూపతి ప్రవీణ్, టౌన్ అధ్యక్షుడు నాసాని రాజు, సింగిల్ విండో డైరెక్టర్ మౌటం సంపత్, మండల మైనారిటి అధ్యక్షుడు ఎండి రాజ్‌మహ్మద్, సోషల్ మీడియా కన్వీనర్ కొలిపాక తిరుపతి, బిజెవైఎం మండల ప్రదాన కార్యదర్శి బూర కుమారస్వామి గంపుల అశోక్, మాట్ల కళ్యాణ్, పోలింగ్ బూత్ అధ్యక్షుడు పెండ్యాల తిరుపతి రెడ్డి, కనుకుంట్ల బ్రహ్మాచారి, భైరి రాజేశ్, పల్లె రవిందర్ రెడ్డి, పాక కుమారస్వామి, నరిగె ఒదెలు, అర్వపల్లి తిరుపతి, ఇరుపాల నరేశ్, పాల్గొన్నారు.



# కంటి వెలుగు కేంద్రాలను సందర్శించిన తహశీల్ధార్



**గూడూరు, జనవరి 23, ప్రభాతవార్త**

మండలంలోని గూడూరు, దామరవంచ ప్రాంతాలలో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాలను గూడూరు తహ సిల్దార్ ఎం.అశోక్‌కుమార్ సోమవారం సందర్శించారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సిఎం కెసిఆర్ ఈనెల 18న ఖమ్మంలో లాంఛనంగా ప్రారంభించగా ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 19 నుండి శిబిరాల నిర్వహణ కొనసాగుతున్న విశయం తెలిసిందే. ఇందులో భాగంగా మండలంలోని అయోధ్యాపురం పిహెచ్‌సి పరిధిలోని గూడూరు, దామరవంచ గ్రామాలలో, తీగలవేణి పిహెచ్‌సి పరిధిలోని తీగలవేణి గ్రామాలలో కూడా అదే రోజు నుండి కంటి వెలుగు శిబిరాలను ప్రారంభించి నిర్వహిస్తున్నారు. కాగా సోమవారం రెండు కేంద్రాలను సందర్శించిన అశోక్‌కుమార్ కేంద్రాల నిర వ్యహణ తీరును పరిశీలించారు. శిబిరాలు ప్రారంభించిన నాటి నుండి ఇప్పటి వరకు నిర్వహించిన స్క్రీనింగ్ టెస్టులు, పంపిణి చేసిన కంటి అద్దాల సంఖ్య, సిఫారసు చేసిన కంటి అద్దాల సంఖ్యలను ఈ సందర్భంగా ఆయన వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా కేంద్రాలకు వచ్చిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించాలని కోరారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కార్పోరేటర్లు

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని 24వ డివిజన్‌లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దాచేపల్లి సీతారాం మాతృమూర్తి దశదిన కార్యక్రమంలో తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, స్థానిక కార్పోరేటర్ ఆకుతోట తేజస్వినీ శిరీష్ పాల్గొని ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం డివిజన్‌లోని ఎస్‌ఎస్‌కే సేవ సమాజ్‌లో జెట్లింగ్ వారి సామూహిక ఉపనయన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు ఆకుతోట తేజస్వినీ శిరీష్, డివిజన్ ముఖ్య నాయకులు శివరాజ్ సోను, మదన్, కిరణ్ కుమార్, కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

### నగరమేయర్ గుండు సుధారాణి

### అభివృద్ధి పనుల పురోగతిపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో చేపడతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో అభివృద్ధి పనుల పురోగతి డివిజన్ల వారిగా అధికారులతో కూలంకుషంగా సమీక్షించి త్వరితగతిన పూర్తి చేయుటకు దిశానిర్దేశనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహానగరంలో నగరబాట, జనరల్ ఫండ్, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ తదితర పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయడంతో పాటు టెండర్ అయిన పనులను తక్షణమే ప్రారంభించాలని ఇంకను మిగిలియున్న వాటికి వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. కాంట్రాక్టర్లు సకాలంలో చేయని పనులను రద్దు చేయాలని, రద్దు చేసిన పనులకు జాప్యం జరగకుండా వెంటనే తిరిగి టెండర్ పిలవాలని సూచించారు. ఈ సమీక్షలో ఎస్ఈ కృష్ణ రావు, ఈఈలు బిఎల్ శ్రీనివాసరావు రాజ్య, సంజయ్ శ్రీనివాసరావు, డీఈలు రవి కుమార్, నరేందర్, సంతోష్ బాబు, రవి కిరన్, ఏఈ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

# జీటీఏ డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**పోచమ్మమైదాన్, జనవరి 23, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జీటీఏ) వారుశివానగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వారి చేతుల మీదుగా జీటీఏ డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్, పబ్బోజు వీరాచారీ, జీటీఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ దుర్గం రవి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బిల్లా కోటేశ్వర్ రావు, రాష్ట్ర కార్యదర్శి మార్గం నవీన్ కుమార్, హన్మకొండ జిల్లా అద్యక్షులు గుజ్జు వెంకటేశం, వరంగల్, మండల



కార్యవర్గ సభ్యులు, గంగాదర్ కిరణ్ రాజేందర్, రాజు, డి రఘు, బిక్షపతి, సిద్దేశ్వర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్‌కు ఘన స్వాగతం

### మండల కేంద్రంలో బీజేపి కార్యాలయం ప్రారంభం...

### పలు గ్రామాల్లో బీజేపి జెండా ఆవిష్కరణలు...



**నడికూడ, ప్రభాతవార్త:**

హుజురాబాద్ ఎమ్మెల్యే, బీజేపి రాష్ట్ర నాయకుడు ఈటెల రాజేందర్ సోమవారం నడికూడ మండలంలో పర్యటించారు. గ్రామాల్లో బీజేపి నాయకులు, ముదిరాజ్ సామాజిక వర్గం నాయకులు, మహిళలు మరియు ఈటల అభిమానులు భారీ ఎత్తున హజరయి ఈటలకు ఘన స్వాగతం పలికారు. ఈటెలతో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, నియోజక వర్గ ఇంచార్జ్ పెసరు విజయచందర్‌రెడ్డి, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి బీజేపి ముఖ్య నాయకులు పర్యటలో పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా మండల కేంద్రంలో బీజేపి జెండా ఆవిష్కరణ చేసి బీజేపి కార్యాలయం ప్రారంబించారు. మండల అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కోటి, ర్యాగమల్ల వెంకటేష్ మరియు బీజేపి మండల నాయకులు, గ్రామ నాయకులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. అనంతరం మండలంలోని కంఠాత్మకూర్, రామక్రిష్టాపూర్, కౌకొండ, సర్వాపూర్ గ్రామంలో పర్యటించి బీజేపి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నగర మేయర్



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

వార్తా తెలుగు జాతీయ దినపత్రిక 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గ్రేటర్ వరంగల్ మహానగరపాలక సంస్థ క్యాంపు కార్యాలయంలో మేయర్ గుండు సుధారాణిచేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు వారికే కాక జాతీయంగా ప్రజలకు అత్యంత చేరువై అందరి మన్ననలను పొందిన పత్రికగా వార్తా తెలుగు జాతీయ దినపత్రిక గత 26 సంవత్సరాల నుంచి ప్రజలకు వాస్తవ కథనాలను వార్తల రూపంలో ప్రచురించి నిజానిజాలను నిర్భయంగా వ్రాసి ప్రలజకు చేరువైన పత్రిక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేయర్ వ్యక్తిగత సహాయకులు భరత్, ముఖ్యనాయకులు లోకేష్, బల్దియా అధికారులు, వార్తా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**నడికూడ, ప్రభాతవార్త:**

నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం నేతాజి సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రదానోపాద్యాయులు అచ ్చ సుదర్శన్ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ మాతృభూమి సేవకు తన జీవితాన్ని అ ంకితం చేసిన మహానేతనే భారత సా ్వతంత్ర్య సమరవీరులలో అగ్రగ్న్యుడని అలుపెరగని ఓటమి లేని మహాపోరాట యోదుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు పోలంపల్లి యుగెందర్, శ్రీదేవి, మోడెంసుకన్య, బాబురావు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన వ్యాపార సముదాయాన్ని ప్రారంభించిన కార్పోరేటర్

**పోచమ్మమైదాన్, జనవరి 23, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరం 22వ డివిజన్ కార్పోరేటర్ బస్వరాజుకుమారస్వామి డివిజన్‌లోని నూతన గృహప్రవేశం కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశాయిపేట రోడ్డు వద్ద గల ఎలక్ట్రికల్ నూతన వ్యాపార సముదాయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు సోల రవి, స్థానిక పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# స్వతంత్ర సమరంలో అలుపెరుగని సైనిక వీరుడు జేసీ బోస్




**సంగెం, జనవరి 23, ప్రభాతవార్త**

స్వతంత్ర సమరంలో అలుపెరుగని సైనిక వీరుడు జగదీష్ చంద్రబోస్ అని నేతాజీయూత్ అద్యక్షుడు బీఆర్ఎస్ మండల యూత్ అద్యక్షులు పెండ్లి పురుషోత్తం రెడ్డి అన్నారు. దేశ స్వాతంత్ర పోరాట యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి సందర్భంగా సంగెం మండల కేంద్రంలోని సంగెం, మొండ్రాయి, గవిచర్ల గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నేతాజీ జయంతి వేడుకల్లో మండల ప్రజాప్రతినిదులు యువకులు విద్యార్థులు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించి స్వతంత్ర సైనిక వీరుడికి ఘనంగా నివాళులర్పించారు. మొండ్రాయి గ్రామంలో నేతాజీ యూత్ ఆద్వర్యంలో నేతాజీ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో పాల్గొన్న మండల బీఆర్ పార్టీ యూత్ అధ్యక్షులు, పురుషోత్తం రెడ్డి మాట్లాడతూ బ్రిటీష్ పాలకుల చేతుల్లో బందీయైన భరతమాతను విముక్తి గావించుటకు భారతదేశంలో ఉవ్వేతునతన ఉప్పొంగిన స్వతంత్ర పోరాట సమరంలో తనదైన ధైర్య సహసాలతో ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు గావించుకొని సమరవీరుల్లో ఒక ప్రత్యేకమైన అగ్రగన్యుడుగా ఓటమి ఎరుగని యోధుడుగా మాతృభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత జగదీష్ చంద్రబోస్ అన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యాన్ని కుప్ప కూల్చడానికి సాయుధ సంగ్రామమే న్యాయమని సైనిక దళాన్ని ఏర్పాటు చేసుకుని ప్రతి భారత పౌరుడు దేశం కోసం ఒక సైనికుడై పోరాటం చేయాలని పిలుపునిచ్చిన మహోన్నతమైన యోధుడు సుభాష్ చంద్రబోస్‌యే అని కొనియాడారు. ఈనాడు దేశం నేతాజీకి ఎంతో ఋణపడి ఉన్నదని దేశంలోని కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ప్రతి గ్రామంలో నేతాజీ విగ్రహాలను ఏర్పాటు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పచర్ గూడ కుమారస్వామి, ఎంపీటీసీ రాణి మొగిలి, ఉప సర్పంచ్, పిశారద, మాజీ ఎంపీటీసీ కే సంపత్, వార్డు మెంబర్, ఎల్ స్వామి వివిధ పార్టీల నాయకులు ఎ. ప్రతాప్ నరేష్ శర్మ బాలకృష్ణ పి.ప్రవీణ్, ఎం. వెంకటేశ్వర్, డి. చిరంజీవి, కొమ్మాలు, శ్రీనివాస్, జగన్, ఈ శ్వరాచారీ, జడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం విజయ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ సుబాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం కరీమాబాద్‌లోని నేతాజీ శుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బీజేపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు. అనంతరం పాఠశాల విద్యార్థులకు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించి యువ భారతావనికి ఆదర్శంగా నేతాజీ నిలిచారని సుభాష్ చంద్రబోస్ దేశానికి అందించిన నిస్వార్థ సేవలను స్మరించుకుంటూ ఆయన జయంతిని పరాక్రమ్ దివాస్‌గా జరుపుకుంటున్నామని ప్రదీప్ రావు అన్నారు. నేతాజీ జయంతిని పురస్కరించుకుని ఆ మహానీయుడికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీగోపాల్ దాస్ ఎల్లయ్య మృతి

**కొడకండ్ల, జనవరి 23, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని నర్సింగాపురం గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ సర్పంచ్ శ్రీగోపాల్ దాస్ ఎల్లయ్య (100) ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా వారి స్వగృహంలో ఆయన భౌతికకాయాన్ని సోమవారం బిఆర్ఎస్ నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబీకులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు దేవగాని సతీష్ గౌడ్, రైతుబంధు కో ఆర్డినేటర్ కప్పల లింగయ్య, నాయకులు పనస యాదగిరి, వార్డు సభ్యులు గోపాల్ దాస్ భానుచందర్, కోఆప్షన్ మెంబర్ నూనెమంతుల మనోహర్, గ్రామ యూత్ అధ్యక్షులు ముత్యం యాకన్న, ముత్యం మధు, తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో**
మండల కేంద్రంలోని నర్సింగాపురం గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ సర్పంచ్ శ్రీగోపాల్ దాస్ ఎల్లయ్య (100) ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి నూనెమంతుల సోమనర్సయ్య, కొడకండ్ల పట్టణాధ్యక్షులు మసురం రవీందర్, బిసి సెల్ మండలాధ్యక్షులు డా॥ వల రమేష్, సర్పంచ్ కప్పల రంగయ్య, నాయకులు,పాల్గొన్నారు.



# గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి మెట్ట ప్రాంత రైతాంగానికి నీరు అందించాలి




**సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**

**వేలేరు ప్రభాతవార్త జనవరి 23:**
వేలేరు మండల ప్రజలు అనేక సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న గౌరవెల్లి ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి మెట్ట ప్రాంత రైతాంగానికి పంటనీరు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలో పీచర గ్రామంలోని సిపిఐ నాయకులు గంగారపు మైసయ్య ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు వర్షాదారంపై ఆదార పడి వ్యవసాయం చేసుకుంటున్నారని అసంపూర్తితో ఉన్న గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తూ లాభాల్లో నడిచే సంస్థలను కార్పోరేట్ సంస్తలకు కట్ట బెట్టుతున్నారని అన్నారు. కార్పోరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయలను రాయితీ ఇవ్వడంతో సామాన్యులపే అదిక భారం పడుతుందని అన్నారు. ప్రజలపై అనవసర భారం మోపాలని చూస్తే ప్రజలను ప్రజా సంఘాల భాగస్వామ్యంతో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రయంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అదిరి శ్రీనివాస్, మండల నాయకులు గడ్డమీది శంకరయ్య, దామెర నరేశ్, దార రాజు విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్ సీఎం కావాలంటూ కొబ్బరికాయలతో ప్రసన్నం

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని చౌరస్తా గీతా భవన్‌పక్కన ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి దేవాయ లంలో వినూత్న కార్యక్రమాలకు కేరాఫ్‌గా నిలిచిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి ఆద్వర్యంలో మంత్రి కేటీఆర్ కార్యనిర్వహణ అధ్యక్షుడిగా 1500 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కొబ్బరి కాయలను శ్రీ దాసాంజనేయ స్వామి వారికి సమర్పించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కేటీఆర్ నాయకత్వంలో పార్టీని, రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని అంతేకాకుండా ముఖ్యంగా వారు సీఎం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలేపాక ప్రసాద్, కుంభం శివపటేల్, రవి, సతీష్, జశ్వ, అమర్నాథ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# నేడే జరిగే రాష్ట్ర సర్వసభ్య సమావేశం జయప్రదం చేయండి

**రాష్ట్ర కార్యదర్శి సంకెర్ల కుమార స్వామి**



**మామునూర్ ప్రభాతవార్త జనవరి 23:**
బిఎన్ఆర్‌కెఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల అయిలన్న ఆద్వర్యంలో నేడు జరిగే సర్వ సభ్య సమావేశంకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి సంకెర్ల కుమార స్వామి పిలుపునిచ్చారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ కార్మిక ఐక్యత కోసం కార్మికులు హక్కుల కోసం బలమైన సంఘం నిర్మానం కోసం అవగాహన సదస్సులు అవసరం అన్నారు. సంఘానికి దశదిశ నిర్దేశం శ్రామిక రాజ్య స్థాపనకై ఏవిదంగా కార్మికులు పోరాటాలు చేయాలో ఈ అవగాన కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడుతాయని అన్నారు.

# తహశీల్దార్‌ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



**మల్హార్‌రావు, జనవరి 23, ప్రభాతవార్త**
నూతన తహశీల్దార్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన పి.శ్రీనివాస్‌ను బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు కందుగుల రఘుపతి సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మండలంలో ఉన్న భూసమస్యల పరిష్కరానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యమ్రంలో వారివెంట బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి బోగరాజు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జనగామ వార్త



# మన ఊరు మన బడిలో ఎంపిక



**కొడకండ్ల, జనవరి 23, ప్రభాతవార్త:**
మండలంలోని లక్ష్మక్కపల్లి యుపిఎస్ పాఠశాల మన ఐరు మన బడిలో ఎంపికైన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాన్‌పాషా అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెంలగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ఎంతో అభివృద్ధి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాలలో విద్యుదీకరణ, కొత్త ఫర్నీచర్, గ్రీన్‌బోర్డు త్వరలో రానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుస్కూరి శోభారాణి సంపత్‌రావు, ఎస్ఎంసి చైర్మన్ పన్మటింటి సోమయ్య, ఎంపిటిసి రామ్ కోటి నాయక్, నోడల్ ఆఫీసర్ రాణి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి సునీల్ రెడ్డి పరామర్శ



**మహముత్తారం, జనవరి 23, ప్రభాతవార్త**
మండలంలోని యామన్‌పల్లి గ్రామానికి చెందిన పట్టెం దేవేందర్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సోమవారం పరామర్శించారు. మృతుని ఆత్మశాంతి చేకూరేలా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అధైర్యపడొద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈపరామర్శలో వారితో పాటు బిజేపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయ రెడ్డి, బిజేపి మండల అధ్యక్షుడు పిలుమరి సంపత్, ప్రధాన కార్యదర్శి పూర్ణచందర్, సోషల్ మీడియా ఇంచార్జ మానేటి శేఖర్, బూత్ అధ్యక్షుడు మహేష్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

# తప్పుడు పాస్‌పుస్తకాలు రద్దుచేయాలి

**ములకలపల్లి, జనవరి 23 ప్రభాతవార్త :**
ములకలపల్లి తహశీల్దార్ సిబ్బందితో కలిసి పోడుగాని ప్రభుత్వ భూమిని పోడు అయినట్లు తప్పుడు నెంబర్లు సృష్టించి 1954 నుంచి వారసత్వ భూమి అని తప్పుడు పట్టాలు పొందారని, కానీ వారు చూపే నెంబర్లు ధరణి వెబ్‌సైట్‌లో చూపించే నెంబర్లు వేరుగా ఉన్నాయని, ఆ భూమి 1/70 చట్టం పరిధిలో ఉందని, ప్రభుత్వ భూమిలో గిరిజనేతరులు పట్టాలు పొందే హక్కు ఏ చట్టంలో లేదని తక్షణమే వారికి ఇచ్చిన పట్టాదారు పాస్‌పుస్తకాలను సెక్షన్-8 ప్రకారం వెంటనే రద్దుచేయాలని సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణిలో అనుదీప్‌కు రాష్ట్ర ఆదివాసీ జేఏసీ నాయకులు ఊకే ముక్తేశ్వరరావు కలిసి వినతిపత్రం ఇచ్చారు. ములకలపల్లి మండలం పూసుగూడెంలో 241 సర్వేలో ప్రభుత్వ భూమిలో 1940 నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ భూమిగా నమోదు అయి ఉందని, దీనికి వారు తప్పుడు పద్ధతిలో వ్యవహరించడం వల్ల ఇలా జరిగిందని ఆ వినతిలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో బాడిశ భిక్షం దొర, సోయం సత్యనారాయణ, సోయం చిన్నారి, ఆర్ఎం.ప్రశాంత్, కాకా పృధ్వీ, సోయం కృష్ణకుమార్, శెట్టిపల్లి రజనిబాబు, ఊకే పెద్దమ్మాయి, కోంద్రు పద్మ, కుంజా రవి, శ్రీరాములు, ఊకే బుల్లిబాబు, పదం నాగరాజు తదితరులు ఉన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

**-కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య**

**-పిహెచ్‌సీలోని కంటి వెలుగు శిబిరం సందర్శన**

కాటారం, జనవరి 23, ప్రభాతవార్త

కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని కంటి వెలుగు శిబిరాన్ని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య సోమవారం సందర్శి ంచారు. వైద్యురాలు దీప్తి, టెక్నీషియన్, ఆరోగ్య సిబ్బందితో కలిసి చర్చించారు. నడవలేని వారికి ఆటో పెట్టించాలని కోరగా హామీ ఇచ్చి నట్లు తెలిపారు. అనంతరం వైద్యాధికారిణీ డా.మౌనికతో సమావేశమై ఆసుపత్రి సమస్యలు, వసతులపై చర్చించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం ఈనెల 31న నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అందుకుగాను తగిన ఏర్పాట్లు చేయాలని వైద్యాధికారిణీని ఎంపిపి సమ్మయ్య ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని కోరారు. ఎంపిపితో పాటు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి అశోక్, యూత్ కాంగ్రెస్ మంథని డివిజన్ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్, నాయకులు కొమురయ్య, టిల్లు, సాయి దిలీప్ ఉన్నారు.






## ఆలయ పునర్నిర్మాణానికి విరాళం అందజేత

కాటారం, జనవరి 23, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా గారెపల్లికి చెందిన హట్కర్ పున్నమ్మ-దేవు నాయక్ దంపతులు రూ.10,116 విరాళంగా ఆలయ పునర్నిర్మాణ కమిటీ బాధ్యులకు అందజేసినట్లు వెల్లడించారు. ఈసందర్భంగా ఆలయ పునర్నిర్మాణ కమిటీ బాధ్యులు పున్నమ్మ-దేవు నాయక్ దంపతులను శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈకార్యక్రమంలో కమిటీ బాధ్యులు కొట్టె శ్రీహరి, జక్కు మొగిలి, కొట్టె ప్రభాకర్, కొట్టె జనార్దన్, తోట వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే ప్రధాన ధ్యేయం

**-యామన్‌పల్లి సర్పంచ్ రత్నం బుక్కయ్య**

**-యామన్‌పల్లిలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు**



మహాముత్తారం, జనవరి 23, ప్రభాతవార్త

యామన్‌పల్లి గ్రామ అభివృద్ధే ప్రధాన ధ్యేయమని యామన్‌పల్లి సర్పంచ్ రత్నం బక్కయ్య అన్నారు. సోమవారం మండలంలోని యామన్‌పల్లిలో సర్పంచ్ బక్కయ్య ఆదేశాల మేరకు పారిశుద్ధ్య పనులను చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. వ్యాధుల భారిన పడకుండా ఉండేందుకు గాను ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. కార్య క్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# దుర్వినియోగ విచారణపై జాప్యం ఎందుకో..?

**-అక్రమాల్లో పెద్దన్న పాత్ర పోషించింది కార్యదర్శినేనా..!**

**-గోప్యంగా ఉంచడం పట్ల మతలబు ఏంటో మరి...**

మల్హర్‌రావు, జనవరి 23, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో భారీగా అవకతవకలు, నిధుల దుర్వినియోగం జరిగాయని, తీర్మాణం లేకుండానే సర్పంచ్ గ్రామంలో మట్టిరోడ్లు వేశాడని, పాలకవర్గం ఏర్పాటైనప్పటి నుండి 17-09-2022వరకు వచ్చిన, ఖర్చుయిన నిధుల వివరాలు తెలుపాలని పంచాయతీ కార్యదర్శికి విన్నవించినా పట్టించుకోవడం లేదని, సర్పంచ్ సిబ్బందితో ఇంటి పనులు చేయించు కుంటున్నాడని తదితర ఆరోపణలతో డిసెంబర్ 19న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, డిపిఓ ఆశలతకు ఉపసర్పంచ్‌తో పాటు పలువురు వార్డు సభ్యులు ఫిర్యాదు చేసిన విషయం విధితమే. కాగా ఈక్రమంలో డీఎల్‌పిఓ సుధీర్ కుమార్ కలెక్టర్ ఆదేశాల మేరకు డిసెంబర్ 29న విచారణ చేపట్టారు. విచారణ మాత్రం తూతుమంత్రంగా సాగుతోందని, నెల రోజులు గడుస్తున్నా విచారణలో జరిగిన అక్రమాలను అధికారులు ఎందుకు గోప్యంగా ఉంచుతున్నారని పలువురు అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు జాప్యం లేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన బాధ్యులపై చర్యలు చేపట్టాలని తాడిచర్ల ప్రజలు కోరుతున్నారు.

**-అక్రమాల్లో పెద్దన్న పాత్ర పోషించింది కార్యదర్శినేనా..?**

గ్రామ పంచాయతీలో జరిగిన అవకతవకలు, నిధుల దుర్వినియోగం కావడంలో పెద్దన్న (ప్రధాన) పాత్ర పోషించింది పంచాయతీ కార్యదర్శినేనా అని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. పంచాయతీ కార్యదర్శి విధుల్లో చేరినప్పటి నుండి అనేక అక్రమాలకు ఆజ్యం పోశాడని పలువురు వార్డు సభ్యులు ఆరోపిస్తున్నారు. హరితహారంలో భాగంగా నాటిన మొక్కల సంరక్షణ కోసం కొనుగోలు చేసిన ట్రీగార్డుల్లో రూ.లక్షల్లో నిధులు గోల్‌మాల్ జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ట్రీగార్డులు, ఇతర అభివృద్ధి పనుల పేరుతో అనేక అక్రమాలకు పెద్దన్న(ప్రధాన) పాత్ర పోషించింది పంచాయతీ కార్యదర్శి అని ఆరోపణలు వినిపిస్తుండడం గమనార్హం. ఏదిఏమైనా విచారణ వివరాలు వెల్లడిస్తేనే అక్రమార్కుల చిట్టా తేటతెల్లం కానుంది.

**-వారం రోజుల్లో నివేదికను అందిస్తాం..**

**-డీఎల్‌పిఓ సుధీర్ కుమార్ వెల్లడి**

తాడిచర్ల గ్రామ పంచాయతీలో దుర్వినియోగం అయినట్లు వచ్చిన ఆరోపణల విషయంలో విచారణను వారం రోజుల్లో పూర్తి చేసి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని డీఎల్‌పిఓ సుధీర్ కుమార్ వెల్లడించారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



కాటారం, జనవరి 23, ప్రభాతవార్త

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు ఆజాద్ హింద్ ఫౌజ్ సంస్థాపకుడు నేతాజీగా గుర్తింపు పొందిన సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను సోమవారం కాటారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ ఆదేశాల మేరకు నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు యాకుబ్, స్వామి, దేవోజీ, రాజబాబు గౌడ్, తిరుపతి, బోధనేతర సిబ్బంది షఫీ, తిరుపతి, ఆఫీస్ సబార్డినేట్ శంకర్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెరువు భూములను పరిరక్షించాలి

**-బిఎస్‌పి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్ కుమార్**

కాటారం, జనవరి 23, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని ఎర్రగుంటపల్లి చెరువుకు సంబంధించిన భూములను పరిరక్షించాలని బిఎస్‌పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం చెరువు భూములు ఆక్రమణకు గురవుతున్న విషయాన్ని సోమవారం ప్రకటన ద్వారా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయతో వేలకోట్లు ఖర్చు చేసి చెరువులను అభివృద్ధి చేశారని, గ్రామ అభివృద్ధి పేరుతో గ్రామ చెరువులను నాశనం చేయడం తగదని గుర్తు చేశారు. ఎర్రగుంటపల్లిలోని చెరువు మధ్యలో రహదారి నిర్మాణాన్ని ఆపేసే విధంగా ప్రజాసంఘాలు ముందుకు రావాలని కోరారు. గ్రామ చెరువులను ధ్వంసం చేస్తే ఊరుకునేది లేదని, బిఎస్‌పి ఆధ్వర్యంలో నిరసనలు చేపడుతామని హెచ్చరించారు. వారితో పాటు రిశ్వంత్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి




కాటారం, జనవరి 23, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. కావున గ్రామాల్లోని అర్హులైన ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోమవారం కాటారం గ్రామంలో ఐకెపి సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు ఇంటింటా తిరుగుతూ కంటి వెలుగు కార్యక్రమం పట్ల అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఐకెపి సిసి స్వర్ణలత, అంగన్‌వాడీ టీచర్లు విమల, రాణి, ఆశా వర్కర్లు రాజేశ్వరి, లత, రాణి తదితరులు ఉన్నారు.

# అనాథ పిల్లల హక్కుల సాధనకై రౌండ్ టేబుల్ సమావేశం

**భూపాలపల్లి, జనవరి 23, ప్రభాతవార్త**

అనాధ పిల్లల హక్కుల సాధనలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి కాంట్రాక్ట్ అసోసియేషన్ భవనంలో సోమవారం మహాజన సోషలిస్టు పార్టీ కన్వీనర్ గట్ల రాజన్న అద్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టిఎన్‌జివోస్ జిల్లా అద్యక్షుడు, అమృత వర్షిణి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కుసుమ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ అనాథల జీవితాలు దుర్భరంగా మారాయని, వారికి ప్రభుత్వం స్మార్ట్ కార్డులను అందజేయాలని కోరారు. మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇంచార్జీ అంబాల చంద్రమౌళి మాట్లాడుతూ సీఎం కేసిఆర్ అనాద పిల్లల గురించి పట్టించుకోవటం లేదని, ఇంతటి దౌర్భాగ్యం కలిగిన సీఎంను ఎప్పుడు చూడలేదని అన్నారు. పలు హామీలను ఇచ్చిన కేసిఆర్ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అటువంటి సీఎం తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ రవికుమార్, బహుజన సమాజ్ పార్టీ అద్యక్షుడు దూడపాక సుమన్, తీన్మార్ మల్లన్న టీం జిల్లా అద్యక్షుడు రవి



పటేల్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు భీమనాదుని సత్యనారాయణ, ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్, ఆప్ జిల్లా ఇంచార్జి నాగుల అరవింద్, విహెచ్‌పిఎస్ కన్వీనర్ మాచర్ల వంశీకృష్ణ, బీఎస్పీ ఇంచార్జీ రావూరి ప్రవీణ్‌కుమార్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు భూక్యా సురేష్, ఎరుకలి హక్కుల పోరాట సమితి అద్యక్షుడు కేతిరి సుభాస్ తదితరులు పాల్గొన్నారు.

# మానవతను చాటుకున్న తోటి స్నేహితులు

## -రూ.50వేల ఆర్థిక సహాయం అందజేత

**రేగొండ, జనవరి 23, ప్రభాతవార్త**

స్నేహితులంటే సంతోషంలోనే కాదు..ఆపదలో కూడా ముందు ఉంటారని బాధలో ఉన్న స్నేహితురాలికి 2006-07 పదవ తరగతి విద్యార్థులు సహాయం అందించి మానవత ధృకృతంతో పాటు, స్నేహం అన్న పదానికి నిర్వచనంగా నిలిచారు. రేగొండ మండలంలోని కొత్తపల్లి గోరి గ్రామంలో కట్ల సృజన అనారోగ్యంతో బాధపడుతుంది. కాగా విషయం తెలుసుకున్న తన తోటి 2006 -07 పదవ తరగతి మిత్రులు కష్టంలో ఉన్న మిత్రురాలికి తాము ఉన్నామంటూ రూ.50వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో పల్లెబోయిన నవీన్, నిమ్మల శంకర్, కట్ల రమేష్, నెల్లి ప్రశాంత్, పుట్ట రమేష్, నర్సింగరావు, ఏంజల సురేష్, చంద్రమౌళి, రాజు, దాసరి కళ్యాణి, హరిత, శిరీష, స్వప్న, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



# డిసిసి బ్యాంకు సేవలపై విస్తృత ప్రచారం



**చిట్యాల, జనవరి 23, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని డిసిసి బ్యాంకు సేవలపై అధికారులు సిబ్బంది విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈమేరకు క్యాషియర్ అఖిల, సిబ్బంది త్రివేణి మండలకేంద్రంలో ఇంటింటికి వెళ్లి బ్యాంకు సేవల పట్ల ప్రజలకు, వినియోగదారులకు అవగాహన కల్పించారు. ప్రధానంగా సహకార మిత్ర డిపాజిట్ ద్వారా కస్టమర్‌కు ఎక్కువ వడ్డీరేట్లు లభించనున్నాయని తెలిపారు. రూ.10 లక్షల పైబడిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక మొత్తంలో వడ్డీలు కల్పించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఆర్డీలతో పాటు ధనలక్ష్మి పథకంలో డిపాజిట్ చేసుకోవాలని సూచించారు. ఇతర బ్యాంకులు అందించే విధంగా తమ బ్యాంకులో అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. ప్రజలు బ్యాంకులో ఖాతాలు తెరిచి డిసిసి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గిరిజనులు పలు వినతులు స్వీకరించిన సీనియర్ అసిస్టెంట్

**ఏటూర్‌నాగారం, జనవరి 23, ప్రభాతవార్త:**

స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన సోమవారం జరిగిన గిరిజన దర్బార్‌లో గిరిజనులు పలు వినతులను సీనియర్ అసిస్టెంట్ తిరుపతికి అందజేశారు. వరంగల్‌కు చెందిన సునిత తండ్రి తుల్సియా లాబ్ అటెండర్ ఉద్యోగం కొరకు దరఖాస్తు చేసుకున్నారని, నా కంటే మెరిట్ ఉన్న అభ్యర్థులకు పర్వతగిరి మరియు నర్సంపేట గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, కానీ వారు జాయిన్ కాలేదని, వారిస్థానంలో మెరిట్ లేని అభ్యర్థులను ఎంపిక చేశారని, వారి నియామకం రద్దు చేసి మెరిట్ ప్రకారం నాకు ఈ ఉద్యోగం ఇవ్వాలని వినతిపత్రం అందజేసింది. కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ ( సీఆర్‌పీ) సోషల్ సబ్జెక్టు 8 పోస్టులను ఏజెన్సీ వారికి కాకుడా ప్లేయిన్ ఏరియా వారికి కేటాయించారని, ఏజెన్సీ వారికి అవకాశం కల్పించాలని కోరుతూ కొట్టెం సదానందం, రేగా సురేందర్, స్వరూప, ఏకలక్ష్మి తదితరులు వినతిపత్రం అందజేశారు. బందాల గడ్డ తండాకు చెందిన ప్రమీల డిగ్రీ



పూర్తి చేశానని ఐటీడీఏ ద్వారా చేపల పెంపకానికి ట్రైనిగ్ ఇప్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. పలువురు పలు సమస్యలను పరిష్కరించాలని కోరూతు వినతిపత్రం అందజేశారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## పట్టణంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**భూపాలపల్లి, జనవరి 23, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో సోమవారం నేతాజి సుభాస్ చంద్రబోస్ జయంతి వేడుకలు సుభాస్‌కాలనీలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అద్యక్షుడు దొంగల రాజేందర్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ నేతాజి స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ సైన్యంతో అహర్నిషలు పోరాటం చేసినటువంటి మహానీయుడు అని అన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి ఎంతో మంది దేశ భక్తులను తయారు చేయటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూర మహిపాల్, నాంపల్లి కుమార్, అక్కపల్లి కోమురయ్య, చెలికాని రమేష్, గట్ట శ్రీనివాస్, తాండ్ర హరీష్, బాలు నాయక్, రమేష్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పీటీసీ



**చిట్యాల, జనవరి 23, ప్రభాతవార్త**

మండలంలోని తిరుమలాపురం గ్రామ శివారు రామచంద్రాపురం గ్రామానికి చెందిన మృతుడు గాజే రమేష్ కుటుంబ సభ్యులను జెడ్పీటీసీ గొర్రె సాగర్ పరామర్శించారు. ఆయన వెంట గ్రామశాఖ అధ్యక్షుడు క్యాతం రమేష్, వార్డు సభ్యుడు సిరిపురం నర్సింగం, నాయకులు సిరిపురం కుమారస్వామి, గాజే అశోక్, క్యాతం రమేష్, సురేష్, శ్రీను, రాజేష్, బండారి తిరుపతి, రాజేందర్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## ఒడితలలో బద్ది పోచమ్మ ఆలయానికి భూమి పూజ

**చిట్యాల, జనవరి 23, ప్రభాతవార్త**



మండలంలోని ఒడితల గ్రామంలో బద్ది పోచమ్మ ఆలయాన్ని నిర్మించేందుకు గ్రామస్థులు ముందుకు వచ్చారు. గ్రామస్థులంతా ఐకమత్యంతో తమ ఇలవేల్పు అయిన బద్ది పోచమ్మ ఆలయాన్ని నిర్మించేందుకు ఉపక్రమించారు. ఈమేరకు సోమవారం గ్రామస్థులంతా ఐకమత్యంతో భూమి పూజకు నాంది పలికారు. కుల మతాలకు అతీతంగా ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి ఘనంగా భూమి పూజ చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# అనుమతులు లేకుండా భూదాన గుట్ట మట్టి తవ్వకాలు

**- ప్రజావాణిలో కలెక్టర్‌కు**

**విన్నవించుకున్న వార్డు ప్రజలు**

*మహబూబాబాద్ రూరల్, జనవరి 23, ప్రభాతవార్త:*



ఎలాంటి అనుమతులు లేకుండా కొంతమంది వ్యక్తులు అక్రమంగా భూదాన గుట్ట మట్టిని త్రవ్వకాలు జరుపుతూ విక్రయాలు జరుపుతున్నారని సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్‌కు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు ప్రాంతానికి చెందిన ప్రజలు షేక్ ఖాదర్ బాబా, గద్దపాటి సంతోష్, కృష్ణయ్య, వెంకన్న, ఎల్లయ్య, తదితరులు విన్నవించుకున్నారు.

## వసతి గృహ సిబ్బందికి వేతనాలు మంజూరు చేయాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 23, ప్రభాతవార్త:*



జిల్లా వ్యాప్తంగా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉన్న వసతి గృహాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పెండింగ్ వేతనాలను మంజూరు చేయాలని సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఇంచార్జి అధికారి సన్యాసయ్యకు సిఐటియు, వసతి గృహ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు మాట్లాడుతూ షెడ్యూల కులాల వసతి గృహాలలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి సెప్టెంబర్ నెల నుండి వేతనాలు రావడం లేదన్నారు. వేతనాలు రాకపోవడంతో వారి కుటుంబ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వెంటనే వేతనాలు మంజూరు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తప్పెట్ల వీరన్న, పసుల గట్టయ్య, బండి వసంత, శ్రీలత, ఉష, స్వరూప, సుగుణ, సత్తెమ్మ, నాగరాజు, ఉపేందర్, పాల్గొన్నారు.

## కస్తూర్భా గాంధీ బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

**- ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి**

*మహబూబాబాద్ రూరల్, జనవరి 23, ప్రభాతవార్త:*



కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమైఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిల్లకంటి సూర్యంలు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని విద్యామిషన్ కార్యాలయం ముందు ఈ నెల 30న చేపట్టే నిరసన కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు షహేనా, ప్రభావతి, సరిత, కవిత, పద్మ, ఉపేంద్ర, నాగేంద్ర కుమారి, దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సుభాష్‌చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

*మహబూబాబాద్ రూరల్, జనవరి 23, ప్రభాతవార్త:*



సమాజంలో విద్యార్థులు భారత స్వాతంత్ర్య సమరయోధులు నేతాజి సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్లెం వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అమనగల్ గ్రామ ప్రభుత్వోన్నత పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్. కవిత, తండ సదానందం, జనార్ధన్, రమేష్, బాలాజి, యుగంధర్, శ్రీనివాస్, అరుణ, హైమా, ఎస్‌కె. షమీం, రామాచారి, ఎస్‌కె. ఉస్మాన్ అలీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారం నిర్వహించాలి

**- సిడిపివో శిరీష**

*మరిపెడ, జనవరి 23, ప్రభాతవార్త:*



అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు కంటి వెలుగు కార్యక్రమంపై ఇంటింటా ప్రచారం నిర్వహించాలని సిడిపివో శిరీష అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని 5వ వార్డులో కొనసాగుతున్న ఇంటింటా ప్రచారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ 18 సం॥లు నిండిన వారందరూ తప్పనిసరిగా కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సభ్యులు ఉమ, రజిత, ఐసిడిఎస్ సూపర్వైజర్ గోగినేని హిమబిందు, అంగన్వాడీ టీచర్ ఉమారాణి, లలిత, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు సమగ్ర వ్యవసాయ చట్టం అమలు చేయాలి

**- అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం**

**జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటేశ్వర్లు**

*కురవి, జనవరి 23, ప్రభాతవార్త:*



అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కార్మికులకు సమగ్ర వ్యవసాయ చట్టం అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటేశ్వర్లు ఆందోళన నిర్వహించి తహశీల్దారు ఇమ్మాన్యుయల్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 14 కోట్ల మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారు. వీరి బతుకు దుర్భరంగా ఉంది. దేశంలో ఏటా రైతాంగం ఆరు లక్షల మంది వ్యవసాయ కార్మికులుగా మారుతున్నారు. తక్షణమే వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేసి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిల్లకంటి సూర్యం, భాస్కర్ రెడ్డి, పైండ్ల యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమపూజలు

*గార్ల, జనవరి23 ప్రభాతవార్త:*



ఆర్యవైశ కులదేవత శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారికి ఆర్యవైశసంఘం ఆద్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కులదైవం శ్రీకన్యకా పరమేశరీ అమ్మవారి ఆత్మార్పణ ధినోత్సవాన్ని పురష్కరించుకొని సోమవారం ఆర్యవైశ సంఘం ఆద్వర్యంలో స్థానిక వర్తక సంఘ భవన్‌లో అమ్మవారి ఫోటోను ఏర్పాటు చేసి పూలమాలలతో వైభవంగా అలంకరించారు. ఈసందర్భంగా అధికసంఖ్యలో మహిళలు పాల్గొని దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేసి సామూహిక కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టి అమ్మవారి కృపకు ప్రాప్తులైనారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అద్యక్షులు అత్తులూరి సత్యనారాయణ, మండల కార్యదర్శి పుల్లఖండం కనకశేఖరం, కోశాధికారి కొదుమూరి రాకేష్, ప్రముఖులు పుల్లఖండం రమేష్‌బాబు, పుల్లఖండం వేణుగోపాల్, మీనేశ్వరావు, రవి, వేమిశెట్టి శ్రీనివాస్, పుల్లఖండం శ్రీనివాసాగుప్తా, పబ్బిశెట్టి రంగారావు, కళ్యాణ్, మహిళలు అత్తులూరి రమాదేవి, ప్రవీణ, విజయలక్ష్మి, తరంగిణి, లక్ష్మి, శ్రావణి, సంధ్య, తదితరులున్నారు.

## భక్తుల కోరికలు తీర్చు అమ్మ

**ఆదిపరాశక్తి వాసవి మాత అమ్మవారు : తిలక్**

*ఖమ్మం కార్పొరేషన్, జనవరి 23, ప్రభాతవార్త :*

కలియుగంలో అధర్మాన్ని నిర్మూలించుటకు దర్మాన్ని ప్రతిష్టించుటకు దైవావతారలకు ధ్యేయమైందని నగరపాలక సంస్థ మాజీ కార్పొరేటర్, ట్రంక్ రోడ్డు శ్రీ వాసరి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయ చైర్మన్ యర్రం బాలగంగాదర్ తిలక్ సోమవరం పేర్కొన్నారు. ఆధర్మ దుష్టత్వంలను రూపుమాపి ఆత్మ త్యాగం చేయటం ఒక అహింసాత్మక విధానంలో చరమస్థితి అన్నారు. స్దానిక ట్రంక్ రోడ్డులోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి ఆత్మర్పణ దినాన్ని పురస్కరించుకొని పంచామృత అభిషేకాలు అలంకరణ, కుంకుమార్చనలు, నీరాజన, మంత్రపుష్పం, ప్రసాద వితరణలు జరిగాయి. భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తిలక్ మాట్లాడుతూ.... దుష్ట నిరంకుశ విధానం అంతరించి శిష్టత్వం వెల్లివిరియడం కోసం అమ్మవారు అగ్నిప్రవేశం చేసి ఆత్మార్పణ గావించారన్నారు. అహింసాయుత త్యాగ మార్గన్ని సత్యాగ్రహ మార్గాన్ని జగన్మాత అనుసరించి దుష్టులకు కనువిప్పు కలిగించిందని తెలిపారు. సదా సర్వదా శ్రీ వాసవి మాతను మనసార పూజించి తరించాలని భక్త కోటిని కోరారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు నంద నాగేశ్వరరావు, నంద పవన్‌కుమార్, కమిటీ బధ్యులు రేవూరి వెంకటేశ్వరరావు, యర్రం సూర్యనరాయణ, మర్రి జగన్మోహన్‌రావు, శ్రీరంగం రామ్మూర్తి, రాజా, శ్రీనివాసరావు, బోజడ్ల సత్యనారాయణ, నాగేశ్వరరావు, కళ్యాణి, నాగలక్ష్మి, సీత తదితరులు పాల్గొన్నారు.

# విత్తన సాగులో అన్నీ లొసుగులే!

### ఒప్పంద పత్రాలు లేకుండానే సేద్యం

### ఏజెన్సీలో నకిలీ విత్తనాల జోరు!

### ఆర్గనైజర్ల వలలో అన్నదాతలు

కరకగూడెం,ప్రభాతవార్త:

మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో కొనసాగుతున్న విత్తనోత్పత్తి (ఆడ,మగ) వరిసాగులో నకిలీ విత్తనాల దందా కొనసాగుతోంది.ధాన్యాన్ని ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తామని పలు అనుమతుల్లేని కంపెనీ విత్తనాలను రైతులకు మాయ మాటలు చెప్పి అంటగడుతున్నారు.. ఒక్కో గ్రామంలో కొంతమంది ఆర్గనైజర్లుగా కొనసాగుతూ.రైతులను నమ్మించేందుకు కృషి చేస్తున్నారు..శాస్త్రీయ పరంగా విత్తనోత్పత్తి వరిసాగులో కనీస నిబంధనలు పాటించని కంపెనీ విత్తనాలను ఇక్కడ రైతులకు అంట గట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. స్థానిక ఆర్గనైజర్లకు కనీస విత్తనాలు, ఎరువులు,పురుగుమందుల విక్రయాలకు సంబంధించిన అనుమతుల్లేకుండా విత్తన దందాను నిర్వహిస్తున్నారు.ఎక్కువ ధర చెల్లిస్తామని రైతులకు మాయమాటలు చెబుతూ ఇష్టారీతిలో పలు కంపెనీలు కరకగూడెం మండలంలోని పలు గ్రామాల్లో రైతులకు అంటగడుతున్నారు.రెండేళ్ళ క్రిందట పలు కంపెనీ విత్తనాలు సగం దిగుబడికూడా రాకపోవడంతో రైతులు నిలదీయడంతో డబ్బు చెల్లిస్తామని చెప్పి తర్వాత చేతులెత్తిన సంఘటనలు నెలకొన్నాయి.

**అనుమతుల్లేకుండా విక్రయాలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం



మండలంలో యాసంగిలో రైతులు వరి పంటనే ఎక్కువగా సాగుచేస్తుంటారు.ఇందులో కొంత మంది రైతులు విత్తనోత్పత్తి (ఆడ,మగ) సాగును నిర్వహిస్తున్నారు.ఒక కిలో ధాన్యం రూ.100 నుంచి రూ 120 చొప్పున అసలైన అనుమతి ఉన్న సంస్థ రైతులకు చెల్లిస్తుంది.నకిలీవి ఒక్క కిలో ధాన్యం రూ.70 నుంచి రూ.75వరకు చెల్లిస్తుంది. ఆర్గనైజర్లు లాభాల కోసం గ్రామాల్లోని అమాయక రైతులను ఆకర్షించేందుకు అనుమతుల్లేని కంపెనీ విత్తనాలు అంటగడుతున్నారు. ఆర్గనైజర్లు ఇచ్చిన ఎరువులు,పురుగుమందులను మాత్రమే పిచికారి చేయాలని ఆదేశిస్తారు.వీటన్నింటిని రైతులకు వీరే విక్రయిస్తున్నారు.

**వరిసాగు ఎక్కడెక్కడంటే..**

మండలంలోని మోతె, అనంతారం, శ్రీరంగాపురం, చొప్పాల,కొత్తూరు,తుమ్మలగూడెం తదితర గ్రామాల్లో విత్తనోత్పత్తి వరి (ఆడ,మగ)సాగు ఎక్కువగా జరుగుతోంది.ప్రస్తుత రబీ సీజన్లో ఆయా కంపెనీల ఆర్గనైజర్లు గ్రామాల్లో రైతులను బురిడీ కొట్టించేందుకు తిరుగుతూ పలువురు రైతుల ద్వారా ఇప్పటికే విత్తనాలు కొనుగోలు చేయించి వరి నాట్లు వేయించారు.

**కొనుగోలులో మోసం**

విత్తనోత్పత్తి వరి ధాన్యాన్ని కొనుగోలు సమయంలో క్వింటాకు పది కిలోలు తరుగు కింద కట్ చేస్తుంటారని పలువురు రైతులు వాపోతున్నారు.క్వింటాకు పది కేజీలు కట్ చేస్తుండటంతో ఎక్కువ మొత్తంలో ఆర్థికంగా నష్టపోతున్నట్లు చెబుతున్నారు..

**రైతులు అగ్రిమెంటు చేసుకోవాలి**

**వ్యవసాయ అధికారి చటర్జీ కరకగూడెం**



విత్తనోత్పత్తి కోసం వరి సాగు చేయిస్తున్న కంపెనీలతో రైతులు పంటకు ముందే అగ్రిమెంటు చేసుకోవాలి లేదంటే రైతులు నష్టపోతారు. పంట దిగుబడిలో తేడాలొచ్చినా,ఇతర సమస్యలు ఎదురైనా అగ్రిమెంటు ఉంటేనే రైతులకు న్యాయం జరుగుతుంది.విత్తనోత్పత్తి వరిసాగుపై ఆసక్తి ఉన్న రైతులు అనుమతులు పొందిన మంచి కంపెనీని ఎంచుకోవాలి.ఆర్గనైజర్లు అనుమతి లేకుండా విత్తనాలు ఎరువులు,పురుగుమందులు విక్రయించకూడదు.అలాంటివారిపై చర్యలు తీసుకుంటాం.

## బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల పరిశీలన

కొత్తగూడెం, జనవరి 23 - ప్రభాతవార్త:



భారత ఎన్నికల సంఘం జిల్లాకు పంపిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను యూజర్ యాక్సెప్టెన్సీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ తెలిపారు. సోమవారం కొత్తగూడెం పట్టణంలోని ఈవీఎం గోదాంలో భద్రపర్చిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల తీరును పరిశీలన చేసేందుకు ఈసీఐఎల్ కంపెనీ ఇంజనీర్ రాజేశం జిల్లాకు వచ్చినట్లు చెప్పారు. జిల్లాకు వచ్చిన 1976 పరికరాలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిశిత పరిశీలన చేస్తున్నామని, ఏదేని మరమ్మతులకు కానీ వినియోగానికి పనికిరానట్లైతే ఆ పరికరాలను తిరిగి ఎన్నికల సంఘానికి పంపనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎంఎ రాజు, సిబ్బంది నవీన్, సీపీఎం నుంచి భూక్యా రమేష్, బీఆర్ఎస్ నుంచి అన్వర్, టీడీపీ నుంచి బొల్లోజు మోహనాచారి, బీఎస్పీ నుంచి కామేష్, బీజేపీ నుంచి లక్ష్మణ్ అగర్వాల్ పాల్గొన్నారు.

## మద్దిశెట్టి సామేలుకు అస్వస్థత

చండ్రుగొండ, జనవరి 23 - ప్రభాతవార్త:



ఛలో వరంగల్ సభకు బీఎస్ఎస్ఎం తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మద్దిశెట్టి సామేలు బయల్దేరుతున్న క్రమంలో గుండెపోటు వచ్చింది. ప్రస్తుతం సత్తుపల్లిలోని కస్తూరి రాం మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని జిల్లా అధ్యక్షుడు పలగాని శ్రీనివాసరావు తెలిపారు.

## సామేలును పరామర్శించిన బీఎస్ఎస్ఎం కార్యకర్తలు

చండ్రుగొండ, జనవరి 23 - ప్రభాతవార్త:



బీఎస్ఎస్ఎం రాష్ట్ర చైర్మన్ మద్దిశెట్టి సామేలు అస్వస్థతకు గురి కావడంతో బీఎస్ఎస్ఎం కార్యకర్తలు ఆయనను పరామర్శించారు. వివిధ మండలాల నుంచి తమ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని, ఆరోగ్యం కుదుట పడే వరకు బయటకు రావొద్దని, అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తికి భగవంతుడు ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. చండ్రుగొండ, టేకులపల్లి, కుసుమంచి, పాల్వంచ, జూలూరుపాడు, లక్ష్మీదేవిపల్లి మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీనివాసరావు స్మారకస్థూపం ఆవిష్కరణ

చండ్రుగొండ, జనవరి 23 - ప్రభాతవార్త:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజా సంపద దోపిడి అవుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శనం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వంకాయలపాటి శ్రీనివాసరావు స్మారక స్థూపాన్ని కాసాని ఐలయ్యతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నున్నా నాగేశ్వరరావు, అన్నవరపు కనకయ్య, తాళ్లూరి వెంకటేశ్వరరావు, కొనకండ్ల వెంకటరెడ్డిలు పాల్గొన్నారు.

## టీడీపీ తీర్థం పుచ్చుకున్న వాసం

కొత్తగూడెం, జనవరి 23 - ప్రభాతవార్త:



ఆదివాసీ గిరిజన రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇటీవల ఖమ్మంలో జరిగిన టీడీపీ జాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో ఆయన ఇచ్చిన పిలుపు మేరకు టీడీపీ పార్టీకి ఆకర్షితుడై పార్టీలో చేరినట్లు రామకృష్ణ తెలిపారు. ఇందులో భాగంగా టీడీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, కంభంపాటి రాంమోహన్‌రావు ఆధ్వర్యంలో కనకుంట్ల కుమార్, కాసా కృష్ణమోహన్ సమక్షంలో హైదరాబాద్ ఎన్‌టీఆర్ భవన్‌లో ఆయన పార్టీ కండువాను కప్పుకున్నారు. వాసం రామకృష్ణ దొర టీడీపీలో చేరడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆదివాసీ వర్గాల్లో టీడీపీ పార్టీ బలోపేతం అవుతుందని నాయకులు చెప్పున్నారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని, పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని రామకృష్ణ చెప్పారు.

## సాధిక్‌పాషాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

కొత్తగూడెం టౌన్, జనవరి 23 - ప్రభాతవార్త:

వివాహం చేసుకుంటానని చెప్పి గత ఐదు సంవత్సరాలుగా సహజీవనం చేసి ఇప్పుడు వేరే స్త్రీని వివాహం చేసుకొని తనను మోసం చేసిన సీడబ్ల్యూసీ సభ్యుడు ఎండీ సాధిక్‌పాషాపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధితురాలు భోగా లక్ష్మీ కోరారు. సోమవారం కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించింది. లక్ష్మీ భర్త సురేష్ మృతి చెందాడు. అయితే గత ఏడు సంవత్సరాల నుంచి సాధిక్‌పాషాతో పరిచయం ఏర్పడిందని, మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి, ఐదు సంవత్సరాలుగా సహజీవనం సాగిస్తున్నాడని, నీ భర్త చనిపోయాడు... నీకు తోడు లేదు.. నాకు ఎవరు... పిల్లను ఇవ్వరు... ఇద్దరం కలిసి జీవిద్దాం అంటూ చెప్పాడు. కానీ ఇప్పుడు తనను కాదని మరో మహిళను వివాహం చేసుకున్నాడని, తనకు న్యాయం చేయాలని కోరారు.

## రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దాడులపై మానవహారం

కొత్తగూడెం టౌన్, జనవరి 23 - ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో భావ ప్రకటన స్వేచ్ఛ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ వాదులు, నాస్తిక వాదులు, హేతువాదులు, టీచర్లపైన జరుగుతున్న సామూహిక దాడులు, మూక దాడులకు వ్యతిరేకంగా మానవహారం నిర్వహించారు. జేవీసీ రాష్ట్ర నాయకులు జీడీ సారయ్య, ప్రముఖ హేతువాద నాస్తిక ఉద్యమకారులు డాక్టర్ భానుప్రసాద్, శాస్త్రీయ అధ్యయన వేదిక రాష్ట్ర కన్వీనర్ చారువాక, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఎల్.విశ్వనాథంలు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నాస్తిక, హేతువాద, అంబేద్కర్ వాదులు, టీచర్లపైన సామూహిక మూక దాడులు ఈ మధ్యకాలంలో ఎక్కువ అయ్యాయని, ఒక వర్గం ప్రజలు కావాలని ఇటువంటి వారిపైన దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ అనుదీప్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ నాయకులు రాసుద్దీన్, మంతెన సంజీవరావు, సుభాని, భరత్, ప్రశాంత్, మంజుల, సాంబ, కంపాటి పృధ్వీ, సురేష్, మంతెన వసంతరావులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ మృతికి సంతాపం

కొత్తగూడెం టౌన్, జనవరి 23 - ప్రభాతవార్త:



ఏబీఎన్ విలేఖరి కాళ్లూరి యతిరాజ్‌కుమార్ గుండెపోటుతో మృతి చెందడం పట్ల ఆయన స్వగ్రామం జూలూరుపాడు మండలం గుండెపూడికి వెళ్లి పార్థీవదేహానికి సింగరేణి జీఎం పర్సనల్ ఆనందరావు నివాళులర్పించారు. ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు. రాజు మృతి చెందాడనే వార్త విన్న తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, చాలా బాధాకరం అని, ఎప్పుడూ నవ్వుతూ చలాకీగా ఉండే వ్యక్తి మన మధ్య లేదనే నిజాన్ని నమ్మలేకపోతున్నానని, ఆయన ఆత్మకుశాంతి చేకూరాలని కోరారు.

**- బార్ అసోసియేషన్ నివాళి**

సీనియర్ జర్నలిస్టు యతిరాజ్‌కుమార్ మృతికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాద్ సంతాపం తెలిపారు. ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి, న్యాయవాదులు గాజుల రాంమూర్తి, లక్కినేని, మారపాక రమేష్‌లు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

# పెట్రోల్‌బంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

కేసముద్రం, జనవరి 23, ప్రభాతవార్త

మండలంలోని కల్వల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్‌పంప్‌ను మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర నాయక్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్ పంపులు ఏర్పాటు వల్ల నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని అదేవిధంగా వినియోగదారులకు కూడా సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఓలం చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పూకంటి యాకుబ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నజీర్‌అహ్మద్, ఎంపిటిసి గంట లోకేరెడ్డి, రైతు కోఆర్డినేటర్ దామెరకొండ ప్రవీణ కుమార్, రవీందర్‌గౌడ్, నీలం దుర్గేష్, రవీందర్‌రెడ్డి, పిచ్చయ్య, చంటి, శ్రీనివాస్, కెల్వీ ప్రసాద్,



# గీతాకార్మికులకు ఆధునిక పరికరాలు అందజేయాలి



కేసముద్రం, జనవరి 23, ప్రభాతవార్త

గౌడ గీతాకార్మికులు వృత్తి పరమైన ప్రమాదాల బారిన పడకుండా వారికి ప్రభుత్వం ఆధునిక పరికరాలు అందజేయాలని గోపా జిల్లా అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ కోరారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను సోమవారం ఆవిష్కరించిన సందర్భంగా స్థానిక హరిహర గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గీత కార్మికుల సంక్షేమం కొరకు 2021-22 బడ్జెట్‌లో కేటాయించిన మొత్తాన్ని తాడి కార్పోరేషన్‌కు ఇవ్వాలని, సేఫ్టీ మోకు, ద్విచక్రవాహనాలు అందజేయాలని కోరారు. నీరాకు కల్లుకు తేడా తెలియని వారు కొందరు వేదామృతం పేరుపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గోపా ప్రతినిధులు యాకాంతంగౌడ్, సొసైటీల అధ్యక్షులు మద్దెల భిక్షపతి, ఓరుగంటి వెంకన్న, మేడి ఉప్పలయ్య, వెంకటేశ్వర్లు, గండి శ్రీను, బండారి శంకరయ్య, రవీందర్, బుర్ర కుమార్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో పలువురి చేరికలు

**-కండువా కప్పి ఆహ్వానించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బుచ్చయ్య**



వాజేడు ప్రభాతవార్త:

మండల పరిధిలోని పేరూరు గ్రామ పంచాయతీ చెంది పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన కుటుంబాలు గొడ్డే అనిల్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు, దళిత బంధు, రైతు భీమా కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్, మారుమూల ప్రాంతాలకు రోడ్లు వంటి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. వీరిని బిఆర్ఎస్ అధ్యక్షుడు రామకృష్ణరెడ్డి, ములుగు జిల్లా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నూగూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బుచ్చయ్య కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సర్వతో ముఖాభివృద్ధి చెందే విధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని ఆయన కొనియాడారు. అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది. సంక్షేమ ఫలితాలు చూసి ప్రజలు చేరికలు జరుగుతున్నాయని సీనియర్ నాయకులు బుచ్చయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రధాన కార్యదరనిఇశ సోమిడి నరసింహారావు, ఉపాధ్యక్షుడు కొత్తగట్టు సాంబూర్తి, పేరూరు సర్పంచ్ యాలం సరస్వతి, అనంతరం ఎంపిటిసి గుడివాడ శేఖర్, మండల యూత్ అధ్యక్షుడు ముడిగ తిరుపతి యాదవ్, ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు గొంది రమణారావు, మండల ఎస్సీ సెల్ నాయకులు చెన్నం సాంబశివరావు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# బీజేపీలో పలువురు నాయకుల చేరిక

పాల్వంచ, జనవరి 23 – ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణంలోని జయమ్మకాలనీకి చెందిన పలువురు స్థానికులు బీజేపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీ నియోజకవర్గ అధికారి ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు సమక్షంలో పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. సుమారు రెండు వంతల పథకాలతో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు దగ్గరైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల్లో కూడా ప్రజల తరపున ముందుండి కొట్లాడే పార్టీ బీజేపీనే అని, ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అని అన్నారు. బీజేపీ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దండగల బుజ్జమ్మ, పల్లపు కోటమ్మ, శ్రీను, బత్తుల ప్రసాద్, వల్లపు సైదులు, నాగరాజు, బత్తుల



నాగరాజు, ఆదినారాయణ, మల్లెల శ్రావణి, బత్తుల లక్ష్మీ, మీరాబీ, బత్తుల కళావతి, ప్రమీల, శిరీష, కృష్ణ, స్వమ్మ, సందీప్, జగన్, కందుల దుర్గ, ఉపేంద్ర, నాగేంద్ర, బత్తుల నర్సింహా రావు, నాగేంద్ర, నవీన్ తదితరులు పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. లక్ష్మణ్, ప్రశాంత్, సాగంటి వెంకటేష్,సురేందర్‌లు పాల్గొన్నారు.




## కేసముద్రం ఎంపిడిఓగా రవీందర్‌రావు



కేసముద్రం, జనవరి 23, ప్రభాతవార్త

కేసముద్రం మండల నూతన ఎంపిడిఓగా జి.రవీందర్‌రావు సోమవారం భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎంపిడిఓగా పని చేసిన రోజారాణి గూడూరు మండలానికి బదిలీ కాగా ఆ స్థానంలో కురవి మండల ప్రత్యేకాధికారిగా విధులు నిర్వహిస్తున్న రవీందర్‌రావును కేసముద్రం బదిలీ చేయగా ఆయన విధుల్లో చేరారు. నూతనంగా భాధ్యతలు చేపట్టిన ఎంపిడిఓను కార్యాలయ సిబ్బంది స్వాగతించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన విలేజ్ కేసముద్రంలో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాన్ని సందర్శించారు.

## జెడ్పీహైస్కూల్‌లో నేతాజి జయంతి

కేసముద్రం, జనవరి 23, ప్రభాతవార్త

మండలంలోని తాళ్లపూసపల్లి జెడ్పీ హైస్కూల్‌లో సోమవారం నేతాజి సుభాష్‌చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాలోతు కోట్యా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేతాజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత స్వాతం త్ర్య పోరాటంలో నేతాజి నిర్వహించిన పాత్రను గుర్తుకు చేసుకున్నారు. దేశం కోసం ప్రాణత్యాగానికి కూడా భయపడని వీరుడుగా సుభాష్‌చంద్రబోస్ చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది గోపికృష్ణ, మల్లారెడ్డి, ఫహీమ్, నజీర్, సోమయ్య పాల్గొన్నారు.

## వెల్ విజన్ సేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



వాజేడు ప్రభాతవార్త:

మండలంలో వివిధ గ్రామాల్లో వెల్ విజన్ సేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో బొల్లారం గ్రామంలో బడిన మహేష్, మల్లేష్ అను పిల్లలకు బట్టలు, పుస్తకాలు, పెన్నులు, చెప్పులు ఇస్తూ బడికి వెళ్ళుటకు చార్జీల నిమిత్తం రూ.2వేలు అందజేశారు. అరుణాచలపురం చిక్కుడు శ్రీను అను తలసేమియా పేషెంట్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5వేలు అందజేశారు. అదేవిధంగా గణపురం కాలనీలో విశ్వాసులతో సొంతగా నిర్మితమవుతూ మధ్యలో ఆగిపోయిన చర్చి నిర్మాణానికి ఆర్థిక సహాయంగా రూ.10వేలు విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా కొరియా ఇండియా కల్చర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నామ్ సోకు యోమ్, హేబిన్ హాజరయ్యారు. వెల్ విజన్ సేవ ఫౌండేషన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జి కుమ్మరి రాంబాబు, కోఆర్డినేటర్ జనగం కేశవరావు, పాస్టర్లు, జానన విక్టరీ, జయరాజు, ఎట్టి ఆసీస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలిచ్చిన వినతులను పరిశీలించి పరిష్కరించాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో విన్నవించుకున్న సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించి ప్రజల నుండి వినతులను తీసుకున్నారు. కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామానికి చెందిన జాటోత్ నిహాల్ పోలియో వల్ల కాలు పనిచేయడం లేదని, అతనికి ఫించను మంజూరు చేయాలని కోరారు. అలాగే సబ్‌స్టేషన్ తండాకు చెందిన సర్పంచ్ జి. వెంకన్న ప్రభుత్వ పాఠశాల చుట్టూ ప్రహరీగోడ నిర్మిస్తే కూలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు స్థలాన్ని ఆక్రమించుకొనే ప్రయత్నం చేస్తున్నారని న్యాయం చేయాలని కోరారు. బయ్యారం మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన ఎ. నాగయ్య తనకున్న భూమికి రైతుబంధు ఇప్పించాలని కోరారు. గూడూరు మండలం వెంగంపేట గ్రామానికి చెందిన పర్వతాలు తను కొనుగోలు చేసిన భూమికి పట్టాదారు పాస్‌పుస్తకములు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఎం. డేవిడ్, అభిలాష అభినవ్, తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగులకు ప్రత్యేక ప్రజావాణి

జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాంగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటుచేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. దివ్యాంగులకు ఏర్పాటుచేసే ప్రజావాణి తేదీలను ముందుగానే తెలియపర్చి కార్యక్రమం నిర్వహించాలన్నారు.

# విద్యార్థులను అభినందించిన కలెక్టర్



**ములుగు, జనవరి 23, ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలలో మొదటి బహుమతి పొంది జాతీయ స్థాయి కళా ఉత్సవ్ పోటీలలో పాల్గొన్న జవహర్ నగర్ మాడల్ స్కూల్ విద్యార్థి బన్నీని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య సోమవారం శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది. అలాగే జనవరి రెండవ వారంలో నిర్మల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి 50 వ వైజ్ఞానిక పర్యావరణ ప్రదర్శన, ఇన్ స్పైర్ మానక్ - 2023 ప్రదర్శనలో ములుగు నుండి 2 ఇన్స్‌పైర్ ప్రదర్శనలను, 14 సైన్స్ ఇన్స్‌పైర్ ప్రదర్శనలను, ఒక ఎగ్జిబిట్ పాల్గొనడం జరిగింది. ప్రదర్శనలో సౌత్ ఇండియా కి ఇద్దరు విద్యార్తులు ఎంపిక కాబడ్డారు. వీటి నుండి ఒక ఇన్స్‌పైర్ ప్రదర్శన జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర భంగా కలెక్టర్ అభినందించారు. గైడ్ టీచర్ జి. కుమార్, జి. రజిత, గైడ్ టీచర్ జి. శ్యాం సుందర్ రెడ్డి ఓ. సాయి కుమార్, గైడ్ టీచర్ కందాల రామయ్యలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సమగ్ర శిక్ష క్వాలిటి కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఎకనామిక్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న చీఫ్‌విప్

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** ఆరోగ్యవంతమైన దేశ ఆర్థిక వ్యవస్థపై పిఆర్ఎస్ శాసన పరిశోధన సంస్థ దేశవ్యాప్తంగా శాసన సభ్యుల కోసం చేపట్టిన ఎకనామిక్ వర్క్‌షాప్ ఎంతగానో దోహదపడుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ పాల్గొన్నారు. దేశ, రాష్ట్రాల ఆర్థిక, ఆరోగ్య వ్యవహారాలపై దేశంలోని అన్ని రాష్ట్రాల శాసన సభ్యుల కోసం పిఆర్ఎస్ అనే పరిశోధన సంస్థ, డిల్లీలోని కాన్సిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా అనే సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సెమినార్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ పాల్గొన్నారు. ఏడవ విడుతలో జరిగిన మొదటి రోజు సమావేశంలో బడ్జెటల్‌పై అవగాహన, భారత ఆర్థిక స్థితి, భారతీయ రాష్ట్రాల్లో ఆరోగ్యంపై వేచిస్తున్న నిధులు, ఆయా రాష్ట్రాల్లో అమల్లో ఉన్న ఆరోగ్య పతకాలు, రాయితీలపై రాష్ట్ర ప్రభుత్వాలు వేచిస్తున్న బడ్జెట్, దేశంలోని రాష్ట్రాల్లో ఆర్థిక దోరణులు, కేంద్రప్రయోజిత పథకాలు అలాగే భారతదేశంలోని ఆయా రాష్ట్రాల్లో స్థానిక సంస్థల పనితీరు వాటి ఆర్థిక సంస్థల నుండి స్పీకర్స్



పాల్గొని ఆయా అంశాలపై సుధీర్ఘమైన చర్చను శాసన సభ్యుల ముందు ఉంచారని చీఫ్‌విప్ ఈ సందర్భంగా మీడియాకు వివరించారు. బడ్జెట్ అవలోకనం, ఆర్థికన వనరుల సద్వినియోగం, ఆర్థిక రంగంపై వేచ్చించాల్సిన నిధులు, స్థానిక సంస్థల పనితీరు వాటికి కేటాయించాల్సిన విత్త నిధులు తదితర అంశాలను వక్తలు అద్భుతంగా వివరించారు. చీఫ్‌విప్ అన్నారు. దేశ శాసన వ్యవస్థ పురోగతిపై పరిశోధనలు జరుపుతున్న పిఆర్ఎస్ సంస్థ చాలా అర్థవంతమైన విధానాలతో ముందుకు వెళ్తుందని మరిన్ని సమకాలీన అంశాలపై చర్చలు నిర్వహించాలని చీఫ్‌విప్ అన్నారు.

# జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులకు కలెక్టర్ అభినందన



**భూపాలపల్లి, జనవరి 23, ప్రభాతవార్త** జాతీయ స్థాయి సైన్స్ ఫేయిర్‌కు ఎంపికైన విద్యార్థులను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా సోమవారం అభినందించారు. ఈనెల నిర్మల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేయిర్‌లో భూపాలపల్లి జిల్లాకు చెందిన శశిధర్, యశ్వంత్, శివయాదవ్, సోనిక్రిష్ణలు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా సోమవారం నలుగురు విద్యార్థులను అభినందించి రానున్న రోజులలో మరిన్ని నూతన ప్రాజెక్టులను తయారు చేసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, మైనార్టీ స్కూల్ ప్రిన్సిపాల్ రజిత, గైడ్ టీచర్ రఘునాథ్, ఆదర్శ స్కూల్ కరస్పాండెంట్ కమలాకర్‌రావు, అంకమ్మరావు, రాజేంద్రప్రసాద్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ విద్యార్థిని యశ్వంత్‌ను అభినందించిన కలెక్టర్



**కాటారం, జనవరి 23, ప్రభాతవార్త** రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేయిర్‌లో ప్రథమ స్థానం సాధించి సౌత్ ఇండియా స్థాయి సైన్స్ ఫేయిర్‌కు ఎంపికైన కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థి యశ్వంత్‌ను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అభినందించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విద్యార్థికి సర్టిఫికెట్, షీల్డ్‌ను అందజేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకొని జాతీయ స్థాయి సైన్స్ ఫేయిర్‌లో రాణించి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలన్నారు. ఇటీవల నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన 50వ రాష్ట్రీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శన(ఆర్‌బివిపి), రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేయిర్‌లో అడ్వాన్స్‌మెంట్ ఇన్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ విభాగంలో లై-ఫై టెక్నాలజీతో ఆవిష్కరించిన ప్రదర్శనతో యశ్వంత్ ప్రథమ బహుమతి సాధించాడు. ఈనెల 27నుంచి కేరళలో జరిగే సౌత్ ఇండియా సైన్స్ ఫేయిర్‌లో యశ్వంత్ పాల్గొనున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థి యశ్వంత్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, ఆదర్శ స్కూల్ చైర్మన్ జనగామా కరుణాకర్ రావు, గౌడ్ టీచర్ బిప రావును కలెక్టర్ అభినందించారు.

# ప్రతీ అర్జీ స్వీకరణకు సిద్ధం

## కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ ప్రణాళికలు రూపకల్పన, నగర అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తుందని కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాకు తలమాణికంగా నలిచే కాళోజి కళాక్షేత్రం, వరంగల్ బస్టాడ్, నేషనల్ హైవే-ఔటర్‌రింగ్ రోడ్డు నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఇప్పటికే పట్టణంలో పచ్చదనానికి పెద్దపీట వేశామని, అంతేకాకుడా ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు భద్రకాళి బండ్ నిర్మాణాన్ని చేపట్టి ఒకవైపు పూర్తి చేశామని పేర్కొన్నారు. ఫోర్ట్ వరంగల్‌ను అభివృబుద్ధి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని వేయిస్థంబాల దేవాలయం, భద్రకాళి దేవాలయం, జైనమందిరం, పద్మక్షమ్మ గుడి వంటి ఆధ్యాత్మిక ప్రాంతాలను అభివృద్ధి చేశామని తెలియజేశారు. రానున్న రోజుల్లో నగర సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించామని తెలిపారు. కూడా అధికారులు, ఉద్యోగులు ప్రజలకు జవాబుదారిగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు. కూడా పరిధిలో ప్రజలు వారి వారి సమస్యలు అర్జీలను విన్నపాలు, సలహాలు, సూచనల నేరుగా తమను కలిసి సమర్పించవచ్చని తెలిపారు. ఉద్యోగులు బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. దరఖాస్తు దారులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.



# ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం

## ఐసిడిఎస్ సిడిపివో స్వరూప

**భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 23:** జాతీయ బాలికల దినోత్సవం సంధర్భంగా సోమవారం మండలంలోని ఎంజిపిఎస్ ఐసిడిఎస్ సిడిపివో ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యమ్రానికి ముఖ్య అతిదిగా బాలల సంక్షేమ సమితి సభ్యులు కె.దామోదర్ పాల్గొని మాట్లాడుతూ ఆడపిల్లలకు సమాజంలో పుస్తకాలతో పాటు సమాజంలో జరిగే అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరం అని అన్నారు. ఆడపిల్లలకు మగ పిల్లలకు సమాన హక్కులు ఉన్నట్టుగానే వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆడపిల్లలు అన్నిరంగాలో రానించడానికి సమిష్టి కృషి అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్కూరి విజయ తిరుపతి రెడ్డి, ప్రోటెక్షన్ అదికారి ఎస్.ప్రవీణ్ కుమార్, ఎంజిపి స్కూల్ ప్రిన్సిపాల్ ప్రపుల దేవి, ఐసిపిఎస్ సోషల్ వర్కర్ సనీత, ఐసిడిఎస్ సూపర్ వైజర్‌లు శిరీష, రేణుక, అంగన్‌వాడి టీచర్స్ శారద, కోమల, పద్మ, కమలాకర్, కుమారి పూర్ణిమ, ఉమ, శ్రీలత, రజిత, తిరుమల, అంకూసి తదితరులు పాల్గొన్నారు.